నితిన్ నబిన్ రాకకు భారీ ఏర్పాట్లు...

5న గాంధీబొమ్మ నుంచి కమాన్ వరకు మహా పాదయాత్ర

50 వేల మందితో జనసమీకరణకు బండి సంజయ్ లక్ష్యం

పార్టీ నేతలకు దిశానిర్దేశం




5లో



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

సోమవారం 02, నవంబర్ 2026 16 పేజీలు



నీటి ఎద్దడి రాకముందే అప్రమత్తం!..

7-8 నెలల తాగునీటి అవసరాలపై ప్రత్యేక ప్రణాళిక..

ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం..

ఉపాధి హామీతో నీటి సంరక్షణ పనులు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త: వాతావరణ మార్పులు.. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గే అవకాశాలు.. భూగర్భ జలాలపై పెరుగుతున్న ఒత్తిడి.. భవిష్యత్తులో తాగునీరు, సాగు నీటి అవసరాలు.. ఈ సవాళ్లను ముందుగానే గుర్తించిన జగిత్యాల జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. నీటి ఎద్దడి పరిస్థితులు తలెత్తకుండా ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచ రణకు శ్రీకారం చుట్టింది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రానున్న 7-8 నెలల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు రూపొందిస్తోంది. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రత్యేక సమీక్షలు నిర్వహిస్తుండగా, కలెక్టర్ బి.సత్యప్రసాద్ క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నారు.

2లో

ఎల్‌నినో ముప్పుపై ముందస్తు ప్రణాళిక

వాహనాల లెక్కలు తేలేదెప్పుడు?

కొనుగోళ్ల నుంచి తుక్కు విక్రయాల వరకు సమగ్ర విచారణ జరగాలి.. మూలకు చేరిన యంత్రాల పరిస్థితిపై ఆరా

ప్రజాధనం వినియోగం.. బాధ్యత ఎవరిదో తేల్చాల్సిందే

గోదావరిఖని , ప్రభాత వార్త: రామగుండం నగరపాలక సంస్థలో వాహనాల కొనుగోళ్లు, వాటి నిర్వహణ, మరమ్మతులు, తుక్కు విక్రయాలకు సంబంధించిన వ్యవహారం ఇప్పుడు మరో కీలక దశకు చేరింది. ఈ అంశాల్లో రికార్డుల నిర్వహణ, పర్యవేక్షణలో నిర్లక్ష్యం జరిగినట్లు విజిలెన్స్ నివేదికలో ప్రస్తావించడంతో 13 మంది అధికారులపై విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. అయితే ఈ విచారణతో తేలాల్సింది కేవలం అధికారుల విధుల నిర్వహణ మాత్రమే కాదు.. ప్రజాధనంతో కొనుగోలు చేసిన వాహనాలు ఎంతవరకు వినియోగంలోకి వచ్చాయి? వాటి నిర్వహణకు చేసిన ఖర్చు ఎం? పనికిరాని వాహనాల పేరుతో తొలగించిన వాటి తుక్కు విక్రయాల ద్వారా కార్పొరేషన్‌కు ఎంత ఆదాయం సమకూరింది? అన్నది అసలు ప్రశ్న.



2లో

కత్తెర పురుగు దెబ్బకు

కుదేలవుతున్న వరి రైతులు!

తెగుళ్లతో సగానికి పడిపోతున్న దిగుబడి.. ధరల పతనం, కొనుగోలు కేంద్రాల జాప్యంతో అన్నదాతల ఆందోళన..

సారంగాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో తీవ్ర ప్రభావం..

పెట్టుబడులు పెరిగినా చేతికి అందని గిట్టుబాటు

సారంగాపూర్ ప్రభాత వార్త వానాకాలంలో వరి పంట సాగు చేసిన అన్నదాతలకు కాలం కలిసిరావడం లేదు. వర్షాభావ పరిస్థితులతో సాగునీరు అందక పంటలు ఎండిపోగా, చేతికొచ్చే దశలో తెగుళ్ల రైతుల ఆశలపై నీళ్లు చల్లుతున్నాయి. ముఖ్యంగా మొగి పురుగు, కత్తెర పురుగు దాడులతో వరి పంట తీవ్రంగా దెబ్బతింటుండటంతో దిగుబడులు తగ్గి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. మరోవైపు ధాన్యం ధరలు రోజురోజుకూ తగ్గుతుండటం, ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభం కాకపోవడంతో పంటను అమ్ముకునేందుకు అన్నదాతలు అష్టకష్టాలు పడుతున్నారు.



12లో



16లో

కరీంనగర్‌లో పోలీసుల విస్తృత నాకాబందీ తనిఖీలు

రౌడీషీటర్లు, గంజాయి అనుమానితుల ఇళ్లలో సీపీ గౌష్ ఆలం సోదాలు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే ధ్యేయంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శనివారం రాత్రి పోలీసులు విస్తృతంగా నాకాబందీ, వాహన తనిఖీలు నిర్వహించారు. నగరంలోని ప్రధాన కూడళ్లు, సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి వాహన పత్రాలు, నంబర్ ప్లేట్లను క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు డ్రంకన్ డ్రైవ్ పరీక్షలు చేపట్టారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేశారు.

వాహనాల లెక్కలు తేలేదెప్పుడు?

కొనుగోళ్ల నుంచి తుక్కు విక్రయాల వరకు సమగ్ర విచారణ జరగాలి

మూలకు చేరిన యంత్రాల పరిస్థితిపై ఆరా

ప్రజాధనం వినియోగం.. బాధ్యత ఎవరిదో తేల్చాల్సిందే

గోదావరిఖని , ప్రభాత వార్త: రామగుండం నగరపాలక సంస్థలో వాహనాల కొనుగోళ్లు, వాటి నిర్వహణ, మరమ్మతులు, తుక్కు విక్రయాలకు సంబంధించిన వ్యవహారం ఇప్పుడు మరో కీలక దశకు చేరింది. ఈ అంశాల్లో రికార్డుల నిర్వహణ, పర్యవేక్షణలో నిర్లక్ష్యం జరిగినట్లు విజిలెన్స్ నివేదికలో ప్రస్తావించడంతో 13 మంది అధికారులపై విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. అయితే ఈ విచారణతో తేలాల్సింది కేవలం అధికారుల విధుల నిర్వహణ మాత్రమే కాదు.. ప్రజాధనంతో కొనుగోలు చేసిన వాహనాలు ఎంతవరకు వినియోగంలోకి వచ్చాయి? వాటి నిర్వహణకు చేసిన ఖర్చు ఎం? పనికిరాని వాహనాల పేరుతో తొలగించిన వాటి తుక్కు విక్రయాల ద్వారా కార్పొరేషన్‌కు ఎంత ఆదాయం సమకూరింది? అన్నది అసలు ప్రశ్న.

కొనుగోళ్లపై గతంలోనే అభ్యంతరాలు

నగర పారిశుధ్య నిర్వహణ కోసం రామగుండం కార్పొరేషన్ భారీ మొత్తంలో వాహనాలు, యంత్రాలను కొనుగోలు చేసింది. వీటిలో స్వీపింగ్ మిషన్లు, ట్రక్ మౌంటెడ్ గార్బేజ్ కంపాక్టర్లు, స్టాటిక్ కంపాక్టర్లు తదితర పరికరాలు ఉన్నాయి. వీటి కొనుగోళ్లు, వినియోగంపై గతంలోనే ప్రజాప్రతినిధులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. సుమారు రూ.2 కోట్లతో కొనుగోలు చేసిన పారిశుధ్య యంత్రాలు, ఇతర వాహనాల పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తారు. కొన్ని యంత్రాలు పూర్తిస్థాయిలో వినియోగంలో లేవని ఆరోపించారు. ఈ ఆరోపణలపై వాస్తవాలు అధికారిక విచారణలో నిర్ధారణ కావాల్సి ఉంది.

కొన్న.. వాహనాలు ఎక్కడున్నాయి?

ఒక వాహనం కొనుగోలు చేసిన తర్వాత దాని వినియోగం, నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ అవసరం. ప్రస్తుతం ఎన్ని వాహనాలు పనిచేస్తున్నాయి? ఎన్ని మరమ్మతుల పేరుతో నిలిచిపోయాయి? ఎన్ని వినియోగానికి పనికిరావని ప్రకటించారు? వాటిని తొలగించేందుకు ఎవరు అనుమతించారు? అన్న వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది. ముఖ్యంగా వాహనాల కొనుగోలు సమయంలో చెల్లించిన ధర, వాటి వాస్తవ వినియోగ కాలం, మరమ్మతుల కోసం వెచ్చించిన మొత్తం మధ్య సంబంధాన్ని పరిశీలించాలి. కొనుగోలు చేసిన యంత్రాలు ఆశించిన స్థాయిలో సేవలు అందించకపోతే అందుకు బాధ్యత ఎవరిదన్నది కూడా తేల్చాలి.

తుక్కు విక్రయాల్లో పారదర్శకత ఏది?

పనికిరాని వాహనాలను కండెమ్నేషన్ చేయడం సాధారణ పరిపాలనా ప్రక్రియే. అయితే అందుకు నిర్దిష్ట నిబంధనలు ఉంటాయి. వాహనం పనికిరాదని నిర్ధారించిన సాంకేతిక నివేదిక, సంబంధిత అధికారుల అనుమతి, విలువ నిర్ధారణ, వేలం ప్రక్రియ, విక్రయించిన మొత్తం కార్పొరేషన్ ఖాతాలో జమ అయిన వివరాలు అందుబాటులో ఉండాలి. ఏ వాహనాన్ని ఎంత ధరకు విక్రయించారు? వేలంలో ఎంతమంది



పాల్గొన్నారు? నిర్ణయించిన ధరకు, విక్రయించిన ధరకు మధ్య వ్యత్యాసం ఉందా? అన్న అంశాలు విచారణలో పరిశీలించాల్సి ఉంది. రికార్డుల్లో నమోదైన వివరాలు, వాస్తవ లావాదేవీల మధ్య తేడాలున్నాయా అన్నదీ గుర్తించాలి.

మరమ్మతుల ఖర్చులపైనా దృష్టి

వాహనాల నిర్వహణలో ఇంధనం, విడిభాగాలు, మరమ్మతుల కోసం ఏటా నిధులు ఖర్చవుతుంటాయి. ఒకే వాహనానికి పదేపదే మరమ్మతులు చేయించిన సందర్భాలున్నాయా? మరమ్మతుల బిల్లులకు అనుగుణంగా పనులు జరిగాయా? మరమ్మతుల అనంతరం వాహనాలు తిరిగి విధుల్లోకి వచ్చాయా? అన్నది పరిశీలించాల్సి ఉంది. ఇంధన వినియోగ రికార్డులను వాహనాల ప్రయాణ వివరాలు, విధుల నిర్వహణతో పోల్చి చూడాలి. అప్పుడే నిర్వహణ ఖర్చుల్లో వాస్తవ పరిస్థితి బయటపడుతుంది.

విచారణ పరిధి ఎంతవరకు?

ప్రభుత్వం 13 మంది అధికారులపై విచారణకు ఆదేశించిన నేపథ్యంలో వారి హయాంలో జరిగిన కొనుగోళ్లు, లావాదేవీలు, రికార్డుల నిర్వహణను పరిశీలించాల్సి ఉంది. అయితే నిర్ణయాలు తీసుకున్న అధికారులు, వాటిని అమలు చేసిన సిబ్బంది, పర్యవేక్షణ బాధ్యత వహించినవారి పాత్రలను విడివిడిగా విశ్లేషించాలి. అవసరమైతే సంబంధిత సరఫరాదారులు, మరమ్మతులు చేపట్టిన సంస్థలు, తుక్కు కొనుగోలుదారుల లావాదేవీలను కూడా నిబంధనల మేరకు పరిశీలించాలి.

ప్రజాధనానికి జవాబుదారీతనం

వాహనాల కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయా? రికార్డుల నిర్వహణలోనే లోపాలున్నాయా? కార్పొరేషన్‌కు ఆర్థిక నష్టం వాటిల్లిందా? అన్నది విచారణ పూర్తయిన తర్వాతే స్పష్టమవుతుంది. ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై తప్పు నిర్ధారణ అయినట్లు భావించరాదు. అయితే విచారణ నివేదికను వెల్లడించి, బాధ్యతలను నిర్ధారించి, నష్టం జరిగినట్లు తేలితే దాని వసూలుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. 13 మంది అధికారుల విచారణతో ఈ వ్యవహారం ముగిసిపోకుండా.. ప్రజాధనంతో కొనుగోలు చేసిన ప్రతి వాహనం ఆచూకీ, ప్రతి రూపాయి ఖర్చు, తుక్కు విక్రయాల ద్వారా వచ్చిన ఆదాయం లెక్క తేలితేనే రామగుండం కార్పొరేషన్‌లో పారదర్శకతకు బాటలు పడతాయి.

కాసుల కోసం ప్రాణాలతో చెలగాటం....

హుజురాబాద్, జమ్మికుంటలో టపాసుల మహా దందా...!

50 దుకాణాలకు రంగం సిద్ధం....

పర్యవేక్షణ గాలికి తెరవెనుక మామూళ్ల పండుగ....

సిండికేట్‌గా కళ్లగప్పుతున్న వ్యాపారులు

జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలని ప్రజల డిమాండ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

"పిల్లికి చెలగాటం.. ఎలుకకు ప్రాణసంకటం" అన్న చందంగా మారింది హుజురాబాద్, జమ్మికుంట పట్టణాల్లో టపాసుల వ్యాపారుల తీరు. దీపావళి పండుగ పూట కాసుల కక్కుర్తితో కొందరు వ్యాపారులు నేరుగా ప్రజల ప్రాణాలతోనే చెలగాటమాడుతున్నారు. దీపావళి పండుగ వెలుగుల మాటున హుజురాబాద్, జమ్మికుంట పట్టణాల్లో టపాసుల వ్యాపారులు చీకటి దందాకు తెరలేపారు. నిబంధనలను తుంగలో తొక్కి, ప్రజల ప్రాణాలను పణంగా పెడుతూ ఇష్టారాజ్యంగా దుకాణాల ఏర్పాటుకు సిద్ధమయ్యారు. హుజురాబాద్ హైస్కూల్ మైదానం, జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానాల్లో సుమారు 50 టపాసుల దుకాణాల ఏర్పాటుకు చకచకా సన్నాహాలు జరుగుతున్నాయి. కనీస భద్రతా ప్రమాణాలు, అగ్నిమాపక, పోలీస్, రెవెన్యూ శాఖల అనుమతుల ప్రక్రియ పూర్తికాకముందే ఈ స్థాయిలో వ్యాపార ఏర్పాట్లు సాగుతుండటం అధికారుల నిర్లక్ష్యానికి, పర్యవేక్షణా లోపానికి అద్దం పడుతోంది.

తెరవెనుక నడుస్తున్న మామూళ్ల దందా

దుకాణాల అనుమతుల నుంచి విక్రయాల వరకు తెరవెనుక భారీగా చేతులు మారుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపల్, వాణిజ్య పన్నులు, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక శాఖల అధికారులు కేవలం ప్రేక్షకపాత్రకే పరిమితం కావడం వెనుక ఖిమామూళ్లఖి మత్తు ఉందన్న విమర్శలు స్థానికంగా బలంగా వినిపిస్తున్నాయి. ప్రజల భద్రతను గాలికొదిలేసి, వ్యాపారుల లాభాలకే అధికారులు పెద్దపీట వేస్తున్నారనే ఆగ్రహం వ్యక్తమవుతోంది.

సిండికేట్ రాజకీయం.. పన్నుల ఎగవేత....

ఈ దుకాణాల వ్యాపారులు ఒక సిండికేట్‌గా ఏర్పడి ధరలను తమ ఇష్టానుసారంగా నిర్ణయిస్తూ పండుగ పూట సామాన్యులను నిలువునా దోచుకునేందుకు పక్కా స్కెచ్ వేశారు. ప్యాకెట్లపై ఉన్న ఎంఆర్పీ ధరలకు, వారు వసూలు చేసే ధరలకు ఏమాత్రం పొంతన లేకుండా పోయింది. దీనికి తోడు ప్రతి లావాదేవీకి బిల్లులు ఇవ్వకుండా ఖిజీరో వ్యాపారంఖి చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీ గండికొడుతున్నారు. ఎంత సరుకు కొంటున్నారు, ఎంత అమ్ముతున్నారు, పన్నులు ఎంత చెల్లిస్తున్నారన్న లెక్కలు లేకుండా ఈ దందా యథేచ్ఛగా సాగుతున్నా వాణిజ్య పన్నుల శాఖ అధికారులు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం.

భద్రత శూన్యం.. ప్రమాదం జరిగితే బాధ్యులెవరు...?

టపాసుల నిల్వ కేంద్రాలు, హోల్‌సేల్ గోదాములకు కనీస అనుమతులు, అగ్నిమాపక యంత్రాలు అందుబాటులో లేవన్న ఆందోళన వ్యక్తమవుతోంది. నిబంధనలకు విరుద్ధంగా భారీగా పేలుడు పదార్థాలను నిల్వ ఉంచితే, ఏమాత్రం అజాగ్రత్త జరిగినా పెను ప్రమాదం తథ్యం. ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లిన తర్వాత అధికారులు మొద్దు నిద్ర వీడితే ప్రయోజనం ఏమిటన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

కలెక్టర్ స్పందించాలి.. దర్యాప్తు జరగాలి

హుజురాబాద్, జమ్మికుంటలో సాగుతున్న ఈ టపాసుల దందాపై జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించాలి. 50 దుకాణాలకు జారీ చేసిన అనుమతుల వివరాలను బహిర్గతం చేసి, ప్రతి దుకాణం వద్ద భద్రతా ప్రమాణాలపై ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి. వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో పాత, కొత్త లావాదేవీలపై ఆడిట్ నిర్వహించి, అనుమతుల జారీలో జరిగిన అక్రమాలు, మామూళ్ల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలి. దీపావళి ముగిసే వరకు అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తే, ఏదేని అనర్థం జరిగితే ప్రభుత్వమే జవాబుదారీ వహించాల్సి ఉంటుంది.



భక్తులకు ఇబ్బందులు లేకుండా

పుష్కర ఏర్పాట్లు చేపట్టాలి

దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్

తాగునీరు, పారిశుద్ధం, లైటింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: గోదావరి పుష్కరాలకు తరలివచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధికారులకు స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుతో కలిసి పలు జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సమావేశంలో పాల్గొన్నారు. పుష్కరాల నేపథ్యంలో చేపట్టిన పనులపై జిల్లాల వారీగా వివరాలు తెలుసుకున్న ప్రిన్సిపల్ సెక్రటరీ, కొత్త ఘాట్ల నిర్మాణం, ఇప్పటికే ఉన్న ఘాట్ల



మరమ్మతులు, ఇతర అభివృద్ధి పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. భక్తులకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు అవసరమైన ఏర్పాట్లతో కూడిన కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. పుష్కర ప్రాంతాల్లో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని, పనులకు అవసరమైన భూముల సేకరణను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా ఆకర్షణీయమైన విద్యుద్దీపాల అలంకరణ చేపట్టాలని సూచించారు. పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించి నిర్దిష్ట సమయంలోగా పూర్తి చేసేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హెచ్ సెక్షన్ పర్యవేక్షకులు ఈశ్వర్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వచ్చేది బీజేపీ ప్రభుత్వమే

తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో సునామీగా వస్తాం

ప్రజాస్వామ్య బద్దంగా గెలుస్తాం : ఎమ్మెల్యే సంజయ్ కుమార్

బిఆర్ఎస్ పార్టీలోనే ఉన్నట్లు స్పీకర్ చెప్పాడు

కేంద్ర నిధులు పక్క దారి పట్టించవద్దు నాణ్యతతో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి : నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్


జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వ మే నని నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారుఅమృత్ 2.0 ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో జరుగుతున్న జగిత్యాల పట్టణంలోని మోతె చెరువు సుందరీకరణ పనులను నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి తో కలిసి పరిశీలించిన బిజెపి జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డ్రీ. బోగ శ్రావణి , జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు. అనంతరం ఎంపీ అరవింద్ మాట్లాడుతూ గతంలో పనిచేసిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజల ను మోసం చేయడంతోనే ఓడించాలని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అలాగే పరిపాలిస్తున్నదని అందుకే త్వరలో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టబోతుందని పేర్కొన్నారు. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ ప్రభుత్వాన్ని బెంగాల్లో మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని కూలదోసి బిజెపి అధికారంలోకి వచ్చిందని తెలంగాణలో సునామీ వలె వచ్చి అధికారం చేపట్టబోతున్నామని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా తెలంగాణలో అధికారం చేపట్టి ప్రజాసేవసేయబోతున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో ధర్నాలు రాస్తారోకోలు చేయడం, దానికి కేటీఆర్ వంత పాడడం ప్రజల గమనిస్తున్నారని పేర్కొన్నారు, కేంద్ర విడుదల చేసే నిధులు పక్కదారి పట్టకుండా అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకోవాలని నాణ్యతతో ప్రారంభించి పూర్తి చేయాలని పేర్కొన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎప్పుడు ఏ పార్టీలో ఉంటాడో తెలియదు అని, స్పీకర్ బి ఆర్ ఎస్ పార్టీలో ఉన్నట్లు పేర్కొన్న

విషయం అందరికీ తెలిసిందే అన్నారు. జగిత్యాల జిల్లాలో కేంద్రం నుండి విడుదల చేసి న నిధులను మళ్ళించకుండా మంజూరు చేయబడ్డ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనూప్ రావు, బిజెపి జగిత్యాల పట్టణ అధ్యక్షులు కాశెట్టి తిరుపతి, బిజెపి జగిత్యాల మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల శ్రీనివాస్, కౌన్సిలర్లు నిమ్మల నాగరాజు,గట్టిపెల్లి మానస జ్ఞానేశ్వర్ మరియు జగిత్యాల్ జిల్లా పట్టణ మండల పదాధికారులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ కవి, రచయిత డా. చెమన్‌కు మల్లావరుుల సదాశివుడు స్మారక పురస్కారం

నవంబర్ 3న హైదరాబాద్‌లో ప్రముఖుల చేతుల మీదుగా అవార్డు ప్రదానం

జూలపల్లి,ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామానికి చెందిన ప్రముఖ కవి, రచయిత, వైద్యుడు డా. చెమన్‌కు ప్రతిష్టాత్మకమైన మల్లావరుుల సదాశివుడు స్మారక పురస్కారం లభించింది. ఈ పురస్కారాన్ని నవంబర్ 3న హైదరాబాద్‌లో ప్రముఖుల సమక్షంలో ఆయనకు ప్రదానం చేయనున్నారు. ఈ అవార్డు లభించడంతో స్వగ్రామం కుమ్మరికుంటతో పాటు జూలపల్లి మండలం, పెద్దపల్లి జిల్లాకు సాహిత్య రంగంలో ప్రత్యేక గుర్తింపు లభించినట్లయింది. తెలంగాణ, తెలుగు సాహిత్య రంగాల్లో తనదైన ప్రత్యేక శైలితో వైవిధ్యభరితమైన కవిత్వాన్ని అందిస్తున్న డా. చెమన్‌కు రచయితగా విశేష గుర్తింపు ఉంది. విద్యార్థి దశ నుంచే కవితలు, కథలు, వ్యాసాలు రాస్తూ సాహిత్య ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన, కేవలం రచనలకే పరిమితం కాకుండా ప్రజా ఉద్యమాల్లోనూ క్రియాశీలకంగా పాల్గొన్నారు. విప్లవ విద్యార్థి ఉద్యమాల నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం వరకు అనేక ప్రజా పోరాటాల్లో ప్రత్యక్షంగా భాగస్వామ్యమయ్యారు. విద్యావంతుల వేదిక, రచ యితల వేదికల ద్వారా తెలంగాణ ఉద్యమానికి తన వంతు కృషి చేశారు. సామాన్య ప్రజల జీవన పరిస్థితులు, సామాజిక అసమానతలు, ప్రజా ఉద్యమాలు, గ్రామీణ జీవితంలోని అనుభవాలు ఆయన రచనల్లో ప్రధాన ఇతివృత్తాలుగా కనిపిస్తాయి. ఆయన రచించిన ఎడారి స్వప్నం మధ్య, ఆవిష్కరించని దృశ్యం వంటి కవితా సంపుటాలు సాహిత్య ప్రపంచంలో చర్చకు దారితీశాయి. ఎడారి స్వప్నం మధ్య పుస్తకం ఎ మిడ్ డ్రీమ్ ఆఫ్ డెసర్ట్‌ఖి పేరుతో ఆంగ్లంలోకి అనువాదమైంది. ఆవిష్కరించని దృశ్యం పుస్తకాన్ని ప్రముఖ తెలంగాణ కవి కాళోజీ చేతుల మీదుగా ఆవిష్కరించడం విశేషం. ఇటీవల ఆయన రచించిన కుమ్మరికుంటోని కథలు పుస్తకం తెలంగాణ గ్రామీణ జీవన చిత్రణకు అద్దం పట్టింది. తన స్వగ్రామమైన కుమ్మరికుంటలో చోటుచేసుకున్న వాస్తవ సంఘటనలను కథలుగా మలుస్తూ, తెలంగాణ పల్లె జీవితంలోని ఆచారాలు, సంప్రదాయాలు, భాష, యాస, నుడికారాలను అద్భుతంగా ఆవిష్కరించారు. ప్రతి గ్రామీణ యువకుడు తన జీవిత అనుభవాలను ఆ కథల్లో చూసుకునేలా రచనలు చేయడం ఆయన ప్రత్యేకత. ఆయన రచనలు పలు భాషల్లోకి అనువాదమయ్యాయి. ఇంగ్లీష్, తమిళం,



కన్నడ, హిందీ, మలయాళ భాషల్లోకి ఆయన సాహిత్యం చేరడం విశేషం. సాహిత్య రంగంలోనే కాకుండా వైద్య వృత్తిలోనూ డా. చెమన్ తనదైన ముద్ర వేశారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో వైద్యుడిగా సేవలందిస్తున్నారు. 1995లో ఆదిలాబాద్ జిల్లా బెస్ట్ యూత్ అవార్డుతో పాటు పలు జాతీయ, రాష్ట్రస్థాయి పురస్కారాలను అందుకున్నారు. ఒక మౌనం వెనకాల కథకు అమెరికాలోని న్యూజెర్సీ నుంచి అవార్డు లభించింది. రెండుసార్లు కుందుర్తి జాతీయ అవార్డు, 2016లో మూడా నాగభూషణ గుప్తా తెలంగాణ రాష్ట్రస్థాయి అవార్డుతో పాటు ఇటీవల అలిశెట్టి ప్రభాకర్ రాష్ట్రస్థాయి అవార్డు, సినారె అవార్డులను కూడా అందుకున్నారు. ఆయన రచించిన ఊరిప్పుడు కవితను కేంద్ర సాహిత్య అకాడమీ హిందీలోకి అనువదించింది. వైద్యం, సాహిత్యం, ప్రజా ఉద్యమాలు, సామాజిక సేవలను సమన్వయం చేసుకుంటూ సాగుతున్న డా. చెమన్ సాహిత్య ప్రస్థానం యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. తాజాగా మల్లావరుుల సదాశివుడు స్మారక పురస్కారం లభించడం ఆయన సుదీర్ఘ సాహిత్య సేవకు మరో గుర్తింపుగా నిలిచింది. కుమ్మరికుంట గ్రామంలో జన్మించి తెలుగు సాహిత్య ప్రపంచంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న డా. చెమన్‌కు ఈ పురస్కారం దక్కడం పట్ల సాహితీవేత్తలు, అభిమానులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నేరాలు-దారుణాలు

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



కరీంనగర్ ప్రభాత వార్త: అప్పుల బాధ తో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్ప డిన ఘటన కరీంనగర్ జిల్లా సైదా పూర్ మండలం బొమ్మకల్‌లో శనివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన బొల్లి శ్రీనివాస్ (48) కొంతకాలంగా అప్పుల భారాన్ని తాళలేక తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. శనివారం సాయంత్రం 5 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసు కుని ప్రాణాలు విడిచాడు. శ్రీనివాస్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

బావిలో పడి రైతు మృతి



ముస్తాబాద్ ప్రభాత వార్త: బావిలోపడి రైతుమృతి చెందిన సంఘటన ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామములో చోటు చేసుకుంది. ఎస్సై జ్యోతి కథనం ప్రకారం చికోడ్ గ్రామానికి చెందిన కోటగిరి శ్రీకాంత్ (38) అనే రైతు వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. శుక్రవారం ఉదయం ఏడు గంటలకు పొలం వద్దకు బర్లకు నీళ్ళు పెట్టడానికి వెళ్లి తిరిగి ఇంటికి రాలేనందున శ్రీకాంత్ కోసం అతని కుటుంబ సభ్యులు వెతుకుచుండగా శనివారం నాడు పొలం వద్ద వున్న బావిలో శవమై తేలి వున్నదాని, మృతుడు బర్లకు నీళ్ళు పెట్టడానికి పోవుచుండగా ప్రమాద వశాత్తూ బావిలో పడి మృతి చెందినాడని మృతుని భార్య శిరీష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వివరాలు వెల్లడించారు.

ఎల్‌నినో ముప్పుపై ముందస్తు కార్యాచరణ

నీటి ఎద్దడి రాకముందే అప్రమత్తం!

7-8 నెలల తాగునీటి అవసరాలపై ప్రత్యేక ప్రణాళిక..

ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం

ఉపాధి హామీతో జూన్-జూలై వరకు నీటి సంరక్షణ పనులు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త: వాతావరణ మార్పులు.. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గే అవకాశాలు.. భూగర్భ జలాలపై పెరుగుతున్న ఒత్తిడి.. భవిష్యత్తులో తాగునీరు, సాగునీటి అవసరాలు.. ఈ సవాళ్లను ముందుగానే గుర్తించిన జగిత్యాల జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. నీటి ఎద్దడి పరిస్థితులు తలెత్తకుండా ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రానున్న 7-8 నెలల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు రూపొందిస్తోంది. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ప్రత్యేక సమీక్షలు నిర్వహిస్తుండగా, కలెక్టర్ బి.సత్యప్రసాద్ క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నారు.

తాగునీటికి ముందస్తు భరోసా

రానున్న వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా మిషన్ భగీరథ ద్వారా జూన్ వరకు నిరంతర సరఫరా జరిగేలా అధికారులు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరుల్లో నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటి వనరుల ఆధారంగా రానున్న రెండు నెలల వరకు తాగునీటి సమస్య ఉండకపోవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. జిల్లాలోని 385 గ్రామ పంచాయతీల పరిధిలో 501 ఆవాసాలకు బల్క్ వాటర్ సరఫరా ద్వారా 73.6 శాతం అవసరాలు తీరుతున్నాయి. పట్టణాల్లో 91 శాతం తాగునీటి అవసరాలు ప్రస్తుతం సరఫరా అవుతున్నాయి.

ఎస్సారెస్పీలో 36 టీఎంసీలు

జిల్లా నీటి భద్రతలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కీలకంగా ఉంది. 80.5 టీఎంసీల పూర్తి సామర్థ్యానికి గాను ప్రస్తుతం 36 టీఎంసీల నీరు అందుబాటులో ఉంది. కాకతీయ ప్రధాన కాలువ ద్వారా అక్టోబర్ 10 నుంచి 5 వేల క్యూసెక్కులు, ఫ్లడ్‌ఫ్లో కాలువ ద్వారా అక్టోబర్ 14 నుంచి 4,300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. వీటి ద్వారా పలు మండలాలకు సాగునీరు అందుతోంది. జిల్లాలోని 920 చెరువుల్లో 572 చెరువులు 75 శాతానికి పైగా నిండి ఉన్నాయి. మరో 148 చెరువుల్లో 50 శాతం కంటే తక్కువ నిల్వలున్నాయి.

వరి సాగు తగ్గించి.. ప్రత్యామ్నాయ పంటలు

జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో 4.20 లక్షల ఎకరాల్లో పంటలు సాగవగా, ఇందులో 3.02 లక్షల ఎకరాల్లో వరి సాగవుతోంది. మొత్తం సాగు విస్తీర్ణంలో వరి వాటా 72 శాతంగా ఉంది. ఎల్‌నినో ప్రభావంతో నీటి లభ్యత





తగ్గే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని యాసంగిలో మొక్కజొన్న, కందులు, ఇతర పప్పుధాన్యాలు, కూరగాయలు, ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించాలని అధికారులు నిర్ణయించారు. రైతుల భూముల స్వభావం, నీటి లభ్యతను బట్టి పంటల ఎంపికపై అవగాహన కల్పించనున్నారు.

భూగర్భ జలాలపై నిఘా

జిల్లాలో 85,974 బోరుబావులు ఉండగా, 62 శాతం మాత్రమే పూర్తిస్థాయిలో పనిచేస్తున్నట్లు అంచనా. 34 శాతం బోర్లలో నీటి దిగుబడి తక్కువగా ఉండగా, నాలుగు శాతం ఎండిపోయాయి. సెప్టెంబరులో సగటు భూగర్భ జలమట్టం 3.65 మీటర్లుగా నమోదైంది. నీటి మట్టాలు తగ్గకుండా బోర్‌వెల్ రీచార్జి, ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్ల నిర్మాణాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు.

నీటి సంరక్షణకు ప్రత్యేక కార్యాచరణ

వర్షపు నీటిని వృథా చేయకుండా భూమిలోకి ఇంకించేలా ఫామ్ పాండ్లు, మ్యాజిక్ సోక్‌పిట్లు, కమ్యూనిటీ సోక్‌పిట్లు, డ్రెయిన్ ఎండ్ సోక్‌పిట్లు, కాంటూరు కందకాలు, స్టోన్ ట్రెంచెస్ నిర్మిస్తున్నారు. ప్రతి ఇంటి వద్ద, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసేలా ప్రజలను ప్రోత్సహిస్తున్నారు. బోర్లకు రీచార్జి వ్యవస్థలు ఏర్పాటు చేసి భూగర్భ జలాల పెంపునకు చర్యలు చేపడుతున్నారు.

ఉపాధి హామీతో నీటి పనులు

వచ్చే జూన్-జూలై వరకు ఉపాధి హామీ పనులు నిరంతరంగా కొనసాగించేలా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి గ్రామంలో రోజుకు సగటున 60 మంది కూలీలకు పని కల్పించాలని సూచించారు. ఫామ్ పాండ్లు, ఇంకుడు గుంతలు, నర్సరీలు, మొక్కల పెంపకం, నీటి సంరక్షణ పనుల ద్వారా కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాల్లో శాశ్వత నీటి వనరులను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

విద్యుత్ వినియోగం పెరిగినా.. ముందస్తు ఏర్పాట్లు

వ్యవసాయ అవసరాలకు జిల్లాలో రోజుకు సుమారు 220 మెగావాట్ల విద్యుత్ అవసరమవుతోంది. సెప్టెంబరులో గత ఏడాదితో పోలిస్తే విద్యుత్ వినియోగం 33.32 శాతం పెరిగింది. సరఫరాలో అంతరాయాలు లేకుండా తొమ్మిది కొత్త 33/11 కేవీ సబ్‌స్టేషన్ల నిర్మాణ పనులు చేపట్టారు. మరోవైపు 1,068 సోలార్ కనెక్షన్ల ద్వారా 12.68 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థం అందుబాటులో ఉంది.

గ్రామగ్రామాన ప్రజా చైతన్యం

నీటి పొదుపు, వర్షపు నీటి సంరక్షణ, ప్రత్యామ్నాయ పంటల సాగుపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ద్వారా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పాటలు, ప్రదర్శనలతో ప్రజలకు నీటి ప్రాధాన్యతను వివరిస్తున్నారు. మత్స్యశాఖ కూడా చెరువుల్లో నీటి లభ్యతను పరిశీలించిన తర్వాతే చేప పిల్లల విడుదలపై నిర్ణయం తీసుకునేలా చర్యలు చేపడుతోంది.

భవిష్యత్తు అవసరాలే లక్ష్యంగా

ఎల్‌నినో ప్రభావం ఎలా ఉన్నా ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా చూడటం, రైతులకు నష్టం వాటిల్లకుండా ప్రత్యామ్నాయ సాగును ప్రోత్సహించడం, గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పించడం లక్ష్యంగా జిల్లా యంత్రాంగం ముందుకు సాగుతోంది. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సమీక్షలు, కలెక్టర్ బి.సత్యప్రసాద్ క్షేత్రస్థాయి పర్యవేక్షణతో వివిధ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. వర్షపు ప్రతి చుక్కను ఒడిసిపట్టి, నీటిని పొదుపుగా వినియోగించుకుంటేనే రానున్న వేసవిని ఎదుర్కోవచ్చన్న సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు.



కరటతో ఆత్మస్థైర్యం పెంపొందుతుంది

మాజీ మంత్రి జీవన్ రెడ్డి





జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: కరాటేతో ఆత్మస్థైర్యం పొందుతుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్ లో గోజిరాయ్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీల బహుమతుల అందజేత కార్య క్రమంలో పాల్గొన్నారు. మాజీ మంత్రి తీళిళీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి గారు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి గారు, వారితో పాటు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ జీనాత్ పర్వీన్ మున్న గారు, కౌన్సిలర్ ప్రదీప్ గారు, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.మాజీ మంత్రి వర్యులు, బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రస్థాయి కరాటే పోటీలను జగిత్యాలలో నిర్వహించడం జగిత్యాలకే గర్వ కారణం.కరాటే ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది.. కరాటే సమాజంలో ప్రతి ఒక్కరికి అవసరం.. కరాటే ఆత్మ రక్షణతో పాటు శారీరక, మానసిక వికాసాన్ని పెంపొందిస్తుంది.క్రీడలకు పాఠశాల స్థాయి నుంచి ప్రోత్సాహం అందించాల్సిన ప్రభుత్వం ఆశించిన స్థాయిలో చొరవ చూపడం లేదు.అన్ని పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించి, క్రీడలను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం ప్రోత్సాహకం అందించాలి. నా చిన్నతనంలో ఆటలు ఆడుకునేందుకు పాఠశాల సమయంలో ప్రత్యేక పీరియడ్ ఉండేది.ప్రస్తుత విద్యా వ్యవస్థలో ఆటలకు సరైన సమయం కేటాయించ లేకపోవడంతో విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి పెరుగుతుంది. చదువుతో పాటు ఆటలకు సమ ప్రాధాన్యత ఇస్తూ క్రీడలను ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఉంది. విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండి క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించాలి తద్వారా ఆయా క్రీడల్లో నైపుణ్యం సాధిస్తారు. విద్యార్థులకు కరాటే నేర్పించేందుకు తల్లిదండ్రుల చూపిస్తున్న ప్రోత్సాహం అభినందనీయం. మానసిక వికాసం తోనే విద్యాభ్యాసానికి సార్థకత ఏర్పడుతుంది.

ఢిల్లీలో ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





ఓట్ బచావో - దేశ్ బచావో కార్యక్రమంలో పాల్గొనేందుకు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో జగిత్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో కలిసి ఢిల్లీకి చేరుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య దేశ ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు పవిత్రతను కాపాడటం, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకతను సాధించడం లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు అని అన్నారు.ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగ హక్కు అని, ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పే అంతిమమని చాటిచెప్పేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఓటు చోరీ, ఓటర్ల జాబితాలో అక్రమాలు, ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న అవకతవకలకు వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ డిల్లీ లో చేస్తున్న పోరాటానికి మద్దతుగా జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య గారు జగిత్యాల నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీర్ పూర్ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న అదనపు జిల్లా మేజిస్ట్రేట్

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా కోర్టు రెండవ అదనపు జిల్లా మేజిస్ట్రేట్ జి. శ్రీనిఖిషా, హైకోర్టు అడ్వకేట్ క్రాంతి ఆదివారంర్ పూర్ మండల కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వారికి దేవస్థాన అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు వారికి వేదాశీర్వచనం అందించి, స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఎండోమెంట్ ఆఫీసర్ కిరణ్, ఎండోమెంట్ చైర్మన్ చిర్నేని శ్రీనివాస్, ఆలయ సిబ్బంది రఘు, వెంకటేష్ మరియు అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

త్రోవను ఆక్రమించాలని ఫిర్యాదు

పరిష్కారం కానీ తప్ప వివాదం





కొడిమ్యాల ప్రభాత వార్త కొడిమ్యాల మండలంలోని శ్రీరాముల పల్లె గ్రామపంచాయతీ పరిధిలో ఓ ఇంటి ముందర రోడ్డుపై నే గోడ నిర్మించాలని కాసిడి దేవేందర్ రెడ్డి, భాగ్యమలు జగిత్యాల ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ఎలాంటి ఫలితం లేదని ఒక ప్రకటన లో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ గోడ నిర్మాణంతో ఇంటిలోకి వెళ్లకుండా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వెంటనే రోడ్డుపై అక్రమంగా నిర్మించిన గోడను సంబంధిత అధికారులు విచారించి వెంటనే తొలగించాలని అధికారులను బాధిత కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

కోరుట్ల వార్త



సౌదీలో గుండెపోటుతో అయిలాపూర్ వాసి సాయిప్రసాద్ మృతి

స్వగ్రామం చేరిన ప్రసాద్ మృతదేహం

పార్థివదేహం తరలింపునకు అండగా నిలిచిన జిడబ్ల్యుఏసి బృందం



కోరుట్ల రూరల్, ప్రభాతవార్త : కోరుట్ల మండలంలోని అయిలా పూర్‌కు చెందిన సాయిప్రసాద్ సౌదీ అరేబియా లోని రియాద్‌లో గుండె పోటుతో మృతిచెందారు. బాత్ రూమ్‌లో ఉండగా ఒక్కసారిగా గుండె పోటు రావడంతో ఆయన కన్ను మూసినట్లు బంధువులు తెలిపారు. సాయిప్రసాద్‌కు భార్య, ఇద్దరు చిన్న కుమారులు ఉన్నారు. కుటుంబ పోషణ కోసం విదేశాలకు వెళ్లి పనిచేస్తున్న ఆయన మరణంతో భార్యాపిల్లలు పెద్ద దిక్కును కోల్పోయారు. ఆయన పార్థివదేహాన్ని కుటుంబానికి ఎలాంటి ఖర్చు లేకుండా స్వదేశానికి తరలించేందుకు ఎన్నారై తెలంగాణ జిడబ్ల్యుఏసి గ్రూప్‌కు చెందిన ఫారూక్ భాయ్ బృందం, బడుగు లక్ష్మణ్, మహమ్మద్ రఫీక్ సోదరులు సహకరించారు.

ఎకనామిక్స్ గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉర్దూ మాధ్యమంలో ఎకనామిక్స్ బోధించేందుకు గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టును భర్తీ చేయనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ నడికట్ల సందీప్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత సబ్జెక్టులో పోస్టు గ్రాడ్యుయేషన్ అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. నెట్ /సెట్ , పీహెచ్డీ అర్హతలతో పాటు బోధన అనుభవం కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 02 ఉదయం 10 గంటలకు కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించే ఇంటర్వ్యూకు తమ ఒరిజినల్ విద్యార్హత ధ్రువపత్రాలతో నేరుగా హాజరుకావాలని ప్రిన్సిపాల్ సూచించారు.

ఆదర్శ పాఠశాలలో సిఎల్‌పటి బోధనకు అర్హుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

మేడిపల్లి, ప్రభాతవార్త: మండలంలోని ఆదర్శ పాఠశాలలో కామన్ లా అడ్మిషన్ టెస్ట్ పోటీ పరీక్షకు విద్యార్థులను సిద్ధం చేసేందుకు బోధన నిర్వహించ డానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వా నిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ నాగసుధారాణి తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు 2026 నవంబర్ 3వ తేదీలోగా తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. ఈ అవకాశానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం 9032691795 నంబర్‌ను సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు.

క్రిస్మస్ వేడుకలకు సన్నాహాలు

డిసెంబరు 17న గోదావరిఖనిలో వేడుకల నిర్వహణ
ఏర్పాట్ల కోసం కమిటీల నియామకానికి నిర్ణయం

గోదావరిఖని,ప్రభాత వార్త: గోదావరిఖనిలో డిసెంబరు 17న నిర్వహించనున్న క్రిస్మస్ వేడుకలకు సంబంధించి ఆదివారం బేతెల్ దర్శన సంఘంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకల నిర్వహణ, ఏర్పాట్లు, కార్యక్రమాల నిర్వహణపై చర్చించారు.క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై నిర్వాహకులు సమాలోచనలు జరిపారు. కార్యక్రమ నిర్వహణకు వివిధ కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వేదిక ఏర్పాటు, ప్రార్థనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అతిథుల ఆహ్వానం, భోజన ఏర్పాట్లు తదితర బాధ్యతలను వేర్వేరు కమిటీలకు అప్పగించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.వేడుకల్లో క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాస్టర్లు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా సమన్వయం చేసుకోవాలని సమావేశంలో చర్చించారు. త్వరలోనే

నితిన్ నబిన్ రాకకు కరీంనగర్‌లో భారీ ఏర్పాట్లు...

5న గాంధీబొమ్మ నుంచి కమాన్ వరకు మహా పాదయాత్ర
50 వేల మందితో జనసమీకరణకు బండి సంజయ్ లక్ష్యం.
పార్టీ నేతలకు దిశానిర్దేశం

కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త : బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఈ నెల 5న కరీంనగర్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా గాంధీబొమ్మ నుంచి కమాన్ వరకు నిర్వహించనున్న మహా పాదయాత్రను కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతం చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పాదయాత్ర వైశ్యభవన్, టవర్ సర్కిల్, శాస్త్రి రోడ్డు మీదుగా కమాన్ వరకు కొనసాగనుంది. ఈ కార్యక్రమానికి 50 వేల మందిని సమీకరించాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు బండి సంజయ్ వెల్లడించారు. కరీంనగర్ నగర, జిల్లా నాయకులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి నాయకుడు తన స్థాయికి తగినట్లుగా కార్యకర్తలు, ప్రజలను సమీకరించాలని, ఎంతమందిని తీసుకురాగలరో స్పష్టంగా చెప్పాలని సూచించారు. డివిజన్ల వారీగా ఇన్‌చార్జీలను నియమించి, ప్లెక్సీలు, హోర్డింగులతో నగరంలో సందడి వాతావరణం కల్పించాలని, ప్రసార మాధ్యమాలు, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు.కాంగ్రెస్ కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే ర్యాలీలుదేశవ్యాప్తంగా 40 ప్రాంతాల్లో భారీ ర్యాలీలు నిర్వహిస్తున్నామని బండి సంజయ్ పేర్కొన్నారు. తెలంగాణలో హైదరాబాద్‌తో పాటు కరీంనగర్‌లోనూ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఓటరు జాబితా సవరణపై కాంగ్రెస్ అనవసర రాద్ధాంతం చేస్తోందని విమర్శించారు. దేశంలో మరణించిన వారి ఓట్లు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన ఓట్లు, శాశ్వతంగా వలస వెళ్లినవారి ఓట్లు, ఆచూకీ లేని ఓట్లను తొలగించకూడదా? అని ప్రశ్నించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని, అక్రమంగా ఓటు హక్కు పొందిన వారి పేర్లను తొలగించాలని అన్నారు.విదేశీ శక్తుల సహకారంతో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై సుప్రీంకోర్టు కూడా సమర్థనీయమైన అభిప్రాయం వ్యక్తం చేసిందని పేర్కొన్నారు.

అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు

నగరంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలని బండి సంజయ్ స్పష్టం చేశారు. అనుమతులు, భూముల



కమిటీలను ఖరారు చేసి ఏర్పాట్లను వేగవంతం చేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, సెక్రెటరీ పి.డిలైట్ నతనియేల్ రెడ్డి, ట్రెజరర్ ఈర్ల థామస్ బాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ రవివర్మ , ప్రభాకర్, దేవ వర కుమార్, ఎఫ్రాయిము , క్రైస్తవ నాయకులు జిమ్మిబాబు. విలాసాగరపు శ్రీనివాస్, రాజారావు ,సొలోమోను రాజు పాల్గొన్నారు.



వ్యవహారాల్లో ఎవరిపైనా ఆరోపణలు వచ్చినా ఉపేక్షించేది లేదన్నారు. కార్పొరేటర్లపై చిన్నపాటి అవినీతి ఆరోపణలు వచ్చినా బ్లాక్‌లిస్ట్‌లో పెడతానని హెచ్చరించారు. దుకాణాల వద్ద వసూళ్లకు పాల్పడినా, డబ్బులు డిమాండ్ చేసినా కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రజల వద్ద నుంచి డబ్బులు తీసుకుంటే వారి మద్దతును కోల్పోవడమే కాకుండా పార్టీకి కూడా నష్టం జరుగుతుందని హితవు పలికారు.

కరీంనగర్ నగర నాయకులపై అసంతృప్తి

పార్టీ కోసం నాయకులు, కార్యకర్తలు నిరంతరం ప్రజల్లో ఉండాలని బండి సంజయ్ సూచించారు. ఎన్నికల్లో ఓటమి ఎదురైనంత మాత్రాన ఇంటికే పరిమితం కావడం సరికాదన్నారు. పార్టీ టికెట్ ఇచ్చి, ఎన్నికల ఖర్చులకు సహకరించి, ప్రచారం చేసినా కొందరు నాయకులు క్రియాశీలకంగా వ్యవహరించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ ఎవరి మీదా ఆధారపడి ఉండదని, పార్టీని బ్లాక్‌మెయిల్ చేసే ధోరణిని సహించబోమని స్పష్టం చేశారు.ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో జనసమీకరణ ఆశాజనకంగా ఉందని, మండలాల వారీగా సమావేశాలు, ప్రచార కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. మహిళా మోర్చా సమావేశాలు కూడా విజయవంతమయ్యాయని పేర్కొన్నారు. అయితే కరీంనగర్ నగరంలో పార్టీ కార్యక్రమాల నిర్వహణ, జనసమీకరణ విషయంలో ఆశించిన స్థాయిలో స్పందన లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సిరిసిల్లలో పార్టీకి బలమైన కార్యకర్తల బలం ఉందని, అక్కడి నాయకులు అనేక కేసులను ఎదుర్కొంటూ పార్టీ కోసం పనిచేస్తున్నారని గుర్తుచేశారు.ప్రతి ఒక్కరూ ఆత్మపరిశీలన చేసుకోవాలని, పార్టీ తనకేమిచ్చిందని కాకుండా పార్టీ కోసం తానేం చేస్తున్నానని ప్రశ్నించుకోవాలని సూచించారు. గ్రామాలు, మండలాల్లో చురుగ్గా పనిచేసే నాయకులకు పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని చెప్పారు. నితిన్ నబిన్ పర్యటనను విజయవంతం చేసేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డివ్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, మాజీ మేయర్ డి. శంకర్, బాస సత్యనారాయణ, నల్లాల ఓదేలు, కోమల ఆంజనేయులు, గుజ్జ శ్రీను, రమేశ్, బోయినిపల్లి ప్రవీణ్ రావు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్‌లో గాలికొదిలేసిన నిబంధనలు

కల్తీ, ఆహార భద్రతలో లోపాలు: బార్ అండ్ రెస్టారెంట్లపై పర్యవేక్షణ ఏది?

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : కరీంనగర్ నగరంలో బార్ అండ్ రెస్టారెంట్ల నిర్వాహకులు నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు ప్రభుత్వం నిర్దేశించిన వేళలు, భద్రతా ప్రమాణాలు, ఆహార నాణ్యతా నిబంధనలను పక్కనబెట్టి వ్యాపారమే పరమావధిగా వ్యవహరిస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబం ధిత ఎక్సైజ్ శాఖ, టాస్క్‌ఫోర్స్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరి స్తుండటంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నడిరోడ్డుపై నిబంధనల ఉల్లంఘన: కరీంనగర్ పట్టణంలోని ప్రధాన కూడళ్లు, నివాస ప్రాంతాల సమీపంలో ఉన్న బార్లలో అర్ధరాత్రి దాటినా విక్రయాలు కొనసాగు తున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సమయపాలన కరువు: నిర్ణీత సమయం దాటిన తర్వాత కూడా వెనక తలుపుల ద్వారా మద్యం విక్రయించడం, రాత్రి వైన్స్, బార్ల బయట తాగుబోతుల హడావుడితో స్థానికులు, ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కల్తీ, ఆహార భద్రతలో లోపాలు: బార్ అండ్ రెస్టారెంట్లలో సరఫరా చేసే సైడ్ డిష్‌లు, నాన్‌వెజ్ వంటకాల తయారీలో కనీస పరిశుభ్రత పాటించడం లేదని ఇటీవల ఆహార భద్రత (ఫుడ్ సేఫ్టీ) తనిఖీల్లో వెల్లడవుతున్నా పద్ధతి మారడం లేదు. కాలం చెల్లిన నూనెలు, రసాయన రంగులను విచ్చలవిడిగా



ఉపయోగిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. అదనపు ధరలు (ఓవర్ చార్జింగ్): ప్రభుత్వం నిర్ణయించిన ఎంఆర్‌పీ కంటే బార్లలో బాటిల్‌పై రూ. 50 నుండి రూ. 100 వరకు అదనంగా వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు? బార్ అండ్ రెస్టారెంట్ల నిర్వహణపై నిరంతరం నిఘా ఉంచాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. నెలవారీ మామూళ్లకు అలవాటుపడి కొన్ని బార్ల ఉల్లంఘనలను చూసీచూడనట్లు వదిలేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆకస్మిక తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాల్సిన ఉన్నతాధికారులు కేవలం ఫిర్యాదులు వచ్చినప్పుడు మాత్రమే పేరుకే తనిఖీలు చేసి మమ అనిపిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ప్రజల డిమాండ్: నగరంలో పెరుగుతున్న నేరాలు, రాత్రి వేళల్లో అశాంతికి బార్ల అక్రమ నిర్వహణే కారణమవుతోందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు, పోలీస్ కమిషనరేట్ అధికారులు తక్షణమే స్పందించి: కరీంనగర్ వ్యాప్తంగా ఉన్న బార్ అండ్ రెస్టారెంట్లలో ఆకస్మిక ఉమ్మడి తనిఖీలు చేపట్టాలి. సమయ పాలన పాటించని, నిర్దేశిత నిబంధనలు ఉల్లంఘించే బార్ల లైసెన్సులను రద్దు చేయాలి. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎక్సైజ్ అధికారులు ఇకనైనా స్పందించి చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



మానవత్వాన్ని చాటిన గౌడ సోదరులు

జూలపల్లి, ప్రభాతవార్త: జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన బంధారపు సురేష్ ఇటీవలే వారి ఆర్టిక పరిస్థితులు సరిగా లేక ఆత్మహత్య చేసుకొని మరణించగా గ్రామ గౌడ సంఘము లోని కొంత మంది మనసున్న మారాజులు కలిసి తల కొంత పోగు చేసి 11000/ రూ., లను గౌడ సంఘము ఉపాధ్యక్షులు తీగల అశోక్ ఆధ్వర్యంలో గౌడ సంఘము అధ్యక్షులు పల్లె రాములు చేతుల మీదుగా వారి కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు,ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబానికి మన వంతుగా చేదోడు వాదోడుగా ఉండటం మన మానవత్వానికి ప్రతీక అని ఈ కార్యక్రమానికి సహకరించి తమ వంతుగా చిన్న పెద్ద సాయం చేసిన మా గౌడ సోదరులందరికి కూడా పేరు పేరున కృతజ్ఞతలు తెలుపుతూ ఇలాగే ఇక ముందు కూడా ఇలాంటి సేవ కార్యక్రమంలో పాల్గొనడానికి గౌడ సోదరులందరూ కూడా పెద్ద ఎత్తున తమ సాయం అందించడంలో ముందుండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గడ్డమిడి శ్రీనివాస్, ఉయ్యాల శ్రీనివాస్ (మీ సేవ),బుర్ర నర్సయ్య, ఉయ్యాల వెంకటేశం, బుర్ర మహేష్,గుండు నరేష్,గుండు పర్శరాములు, జంపయ్య, బూరుగు సాగర్,గుండు మహేష్,బుర్ర సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సాగునీళ్లు లేక ఎండుతున్న వరి పొలాలు

కాల్వశ్రీరాంపూర్ ప్రభాతవార్త



మండలంలోని జాఫర్‌ఖాన్పేట గ్రామానికి చెందిన కారుకూరి పోచాలు వెన్నంపల్లి శివారులో తన స్వంత భూమి 2 ఎకరాల్లో వరి సాగు చేశారు సమృద్ధిగా వర్షాలు పడతాయని కాలువ నీళ్లు వస్తాయనే ఆశతో వరి పొలం వేశాడు. పొలం మొత్తం పొట్టదశకు వచ్చిన తరువాత సమృద్ధిగా వర్షాలు రాకపోవడంతో కాల్వ నీళ్లు అందక రెండెకరాల వరిపాలం పూర్తిగా ఎండిపోయిందని పోచాలు ఆవేదన వ్యక్తం చేశాడు. ఒక్కతడి కాల్వనీళ్లు విడిచాం అని అధికారులు చెపితే అవి చివరి ఆయకట్టుకు అందక పొలం మొత్తం ఎండిపోయిందని రైతు బోరున విలపించాడు. పెట్టుబడిపెట్టి వరి పొలం వేస్తే, పెట్టుబడి కూడా రావడం లేదని పోశాలు తెలిపారు బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు

సచ్చిదానంద స్వామి ఆశీస్సులు పొందిన ప్రభుత్వ విప్ విజయరమణ రావు

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి స్వామివారికి స్వాగతం
భక్తి ప్రవచనాల కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

పెద్దపల్లి, ప్రభాతవార్త: అవధూత దత్త పీఠాధిపతి పరమపూజ్య శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ మంథని, ధన్వాడ పర్యటనకు విచ్చేసిన సందర్భంగా ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు స్వామివారి ఆశీస్సులు పొందారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం శివకిరణ్ గార్డెన్స్‌లో నిర్వహించిన సచ్చిదానంద స్వామిజీ భక్తి ప్రవచనాలను వీక్షించారు. ముందుగా మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మేయర్ మహంకాళి స్వామి, మున్సిపల్ చైర్మన్ నూగిల్లా మల్లయ్యతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అయ్యగార్లు, స్వామివారి భక్తులు పాల్గొన్నారు.



కాసుల కోసం ప్రాణాలతో చెలగాటం

హుజురాబాద్, జమ్మికుంటలో టపాసుల 'మహా' దందా
50 దుకాణాలకు రంగం సిద్ధం
పర్యవేక్షణ గాలికి తెరవెనుక 'మామూళ్ల' పండుగ
సిండికేట్‌గా కళ్లుగప్పుతున్న వ్యాపారులు జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలని ప్రజల డిమాండ్





జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త

"పిల్లికి చెలగాటం.. ఎలుకకు ప్రాణసంకటం" అన్న చందంగా మారింది హుజురాబాద్, జమ్మికుంట పట్టణాల్లో టపాసుల వ్యాపారుల తీరు. దీపావళి పండుగ పూట కాసుల కక్కుర్తితో కొందరు వ్యాపారులు నేరుగా ప్రజల ప్రాణాలతోనే చెలగాటమాడుతున్నారు. దీపావళి పండుగ వెలుగుల మాటున హుజురాబాద్, జమ్మికుంట పట్టణాల్లో టపాసుల వ్యాపారులు చీకటి దందాకు తెరలేపారు. నిబంధనలను తుంగలో తొక్కి, ప్రజల ప్రాణాలను పణంగా పెడుతూ ఇష్టారాజ్యంగా దుకాణాల ఏర్పాటుకు సిద్ధమయ్యారు. హుజురాబాద్ హైస్కూల్ మైదానం, జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానాల్లో సుమారు 50 టపాసుల దుకాణాల ఏర్పాటుకు చకచకా సన్నాహాలు జరుగుతున్నాయి. కనీస భద్రతా ప్రమాణాలు, అగ్నిమాపక, పోలీస్, రెవెన్యూ శాఖల అనుమతుల ప్రక్రియ పూర్తికాకముందే ఈ స్థాయిలో వ్యాపార ఏర్పాట్లు సాగుతుండటం అధికారుల నిరక్ష్యానికి, పర్యవేక్షణ లోపానికి అద్దం పడుతోంది.తెరవెనుక నడుస్తున్న మామూళ్ల దందాదుకాణాల అనుమతుల నుంచి విక్రయాల వరకు తెరవెనుక భారీగా చేతులు మారుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపల్, వాణిజ్య పన్నులు, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక శాఖల అధికారులు కేవలం ప్రేక్షకపాత్రకే పరిమితం కావడం వెనుక భిమామూళ్లభి మత్తు ఉందన్న విమర్శలు స్థానికంగా బలంగా వినిపిస్తున్నాయి. ప్రజల భద్రతను గాలికొదిలేసి, వ్యాపారుల లాభాలకే అధికారులు పెద్దపీట వేస్తున్నారనే ఆగ్రహం వ్యక్తమవుతోంది. సిండికేట్ రాజకీయం.. పన్నుల ఎగవేత....ఈ దుకాణాల వ్యాపారులు ఒక సిండికేట్‌గా ఏర్పడి ధరలను తమ ఇష్టానుసారంగా నిర్ణయిస్తూ పండుగ పూట సామాన్యులను నిలువునా దోచుకునేందుకు పక్కా స్కెచ్ వేశారు. ప్యాకెట్లపై ఉన్న ఎంఆర్పీ ధరలకు, వారు వసూలు చేసే ధరలకు ఏమాత్రం పొంతన లేకుండా పోయింది. దీనికి తోడు ప్రతి లావాదేవీకి బిల్లులు ఇవ్వకుండా భిజీరో వ్యాపారంభి చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీ గండికొడుతున్నారు. ఎంత సరుకు కొంటున్నారు, ఎంత అమ్ముతున్నారు, పన్నులు ఎంత చెల్లిస్తున్నారన్న లెక్కలు లేకుండా ఈ దందా యథేచ్ఛగా సాగుతున్నా వాణిజ్య పన్నుల శాఖ అధికారులు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. భద్రత శూన్యం.. ప్రమాదం జరిగితే బాధ్యులెవరు...?టపాసుల నిల్వ కేంద్రాలు, హోల్‌సేల్ గోదాములకు కనీస అనుమతులు, అగ్నిమాపక యంత్రాలు అందుబాటులో లేవన్న ఆందోళన వ్యక్తమవుతోంది. నిబంధనలకు విరుద్ధంగా భారీగా పేలుడు పదార్థాలను నిల్వ ఉంచితే, ఏమాత్రం అజాగ్రత్త జరిగినా పెను ప్రమాదం తథ్యం. ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లిన తర్వాత అధికారులు మొద్దు నిద్ర వీడితే ప్రయోజనం ఏమిటన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.కలెక్టర్ స్పందించాలి.. దర్యాప్తు జరగాలిహుజురాబాద్, జమ్మికుంటలో సాగుతున్న ఈ టపాసుల దందాపై జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించాలి. 50 దుకాణాలకు జారీ చేసిన అనుమతుల వివరాలను బహిర్గతం చేసి, ప్రతి దుకాణం వద్ద భద్రతా ప్రమాణాలపై ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి. వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో పాత, కొత్త లావాదేవీలపై ఆడిట్ నిర్వహించి, అనుమతుల జారీలో జరిగిన అక్రమాలు, మామూళ్ల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలి. దీపావళి ముగిసే వరకు అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తే, ఏదేని అనర్థం జరిగితే ప్రభుత్వమే జవాబుదారీ వహించాల్సి ఉంటుంది.

ఇజ్రాయెల్ తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షుడిగా నీరడి ప్రకాష్ ఎన్నిక

నూతన కార్యవర్గం ఎన్నిక..పలువురి అభినందనలు
ప్రభాత వాక్తరీంనగర్ రూరల్

ఇజ్రాయెల్‌లో నివసిస్తున్న తెలంగాణ వాసుల ఐక్యత, సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఇజ్రాయెల్ తెలంగాణ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు ఉత్సాహంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి నీరడి ప్రకాష్ విజయం సాధించి నూతన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా కరణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా శివగౌడ్, కోశాధికారిగా సందీప్ ఎన్నికయ్యారు.తెలంగాణకు చెందిన ప్రవాసులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి, వారి మధ్య ఐక్యతను పెంపొందించడంతో పాటు, పరస్పర సహకారం, సేవా కార్యక్రమాలు, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు అసోసియేషన్ కృషి చేయాలనే లక్ష్యంతో నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించనుంది.ఈ సందర్భంగా ఇజ్రాయెల్ తెలంగాణ




అసోసియేషన్ వ్యవస్థాపకుడు మెరుగు మహేష్ నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. అధ్యక్షుడిగా ఎన్నికైన నీరడి ప్రకాష్‌తో పాటు ఉపాధ్యక్షుడు కరణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శివగౌడ్, కోశాధికారి సందీప్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన కార్యవర్గం అసోసియేషన్ అభివృద్ధికి, తెలంగాణ ప్రజల సంక్షేమానికి సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు.అదేవిధంగా దేగాం లక్ష్మీ నారాయణ, మొండి రమేష్, శ్రీకాంత్ గౌడ్, నరేందర్ తదితరులు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టి అసోసియేషన్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చిగురుమామిడి, ప్రభాత వార్త

:చిగురుమామిడి మండలంలోని రేకొండ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 198081 ఎస్ఎస్సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకచోట చేరిన పూర్వ విద్యార్థులు పాఠశాల నాటి బాల్య మధుర జ్ఞాపకాలను, స్మృతులు నెమరువేసుకున్నారు. ఆనాటి స్నేహాలు, అనుభవాలను గుర్తుచేసుకుంటూ ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలపై తమకున్న అనుబంధాన్ని చాటుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సమ్మేళనం పూర్వ విద్యార్థుల్లో నూతన



ఉత్సాహాన్ని నింపింది. నాడు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు వేంకటాద్రి, ఆనంతరాం రెడ్డి గ్రామ ఉపసర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ రద్దు కోసం ఢిల్లీ నిరసన కార్యక్రమంలో చందుర్తి నాయకులు

చందుర్తి : ప్రభాతవార్త

ఎస్ ఐ ఆర్ రద్దు కోసం ఢిల్లీలోని రాం లీలా మైదానంలో ఇండియా కూటమి మహా ధర్నా కార్యక్రమంలో ప్రభుత్వ విప్. వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పిలుపుమేరకు రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఢిల్లీ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ చెలుకల తిరుపతి మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ ఐ ఆర్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నాయని, దీనిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలిపారు.ఢిల్లీ రాం లీలా మైదానంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో కేంద్ర ఎన్నికల




ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని, ఎస్ ఐ ఆర్ ప్రక్రియను రద్దు చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో చందుర్తి మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, సర్పంచులు అవారి రమేష్, దూది మనిషా శ్రీనివాసరెడ్డి. బొడిగే లావణ్య అనిల్ గౌడ్ నాయకులు ధర్మపురి శ్రీనివాస్. ఎర్రం గంగనర్సయ్య తదితరులు ఉన్నారు.

మెట్‌పల్లి వార్త



నరేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ అరవింద్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త



:మెట్‌పల్లి పట్టణంలోని అరపేటకు చెందిన బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఏలేటి నరేందర్ రెడ్డి తండ్రి ఏలేటి బుచ్చిలింగం ఇటీవల మరణించిన నేపథ్యంలో ఆదివారం నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ ఆరపెట్ లోని వారి నివాసానికి వెళ్లి బుచ్చిలింగం చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ అనూప్ రావు, మెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు దొనికెల నవీన్, కౌన్సిలర్ బోడ్ల ఆనంద్, బీజేపీ నాయకులు పుడుకారపు కిషోర్ రెడ్డి, ధర్మపురి వేణుగోపాల్, గుంటుక సదాశివ్, లోలపు అనిల్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాసరావుకు అంతర్జాతీయ అవార్డు

మెట్ పల్లి అర్బన్, ప్రభాతవార్త:



మెట్ పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వెల్ముల శ్రీనివాసరావుకు 2026-2027 సంవత్సరానికి సంబంధించి లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ డిస్ట్రిక్ట్ అవార్డు లభించింది. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఇంటర్నేషనల్ లయన్స్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ రాజేంద్రప్రసాద్ ఈ అవార్డును వెలుముల శ్రీనివాసరావుకు అందజేశారు.ఈ సందర్భంగా మెట్ పల్లి లయన్స్ క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ వెలుముల శ్రీనివాసరావును అభినందించారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం క్లబ్‌కు గర్వకారణమని పేర్కొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రతిపక్షాల కుట్రలు తగవు గంగాడి కృష్ణారెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలు ఏమాత్రం సరైనవి కావని ప్రముఖ న్యాయవాది, బిజెపి మాజీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని మేధావులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.... ఎస్ఐఆర్ ప్రక్రియలో సరైన మార్గదర్శకాలను ముందే వివరించారని, వాటికి అనుగుణంగా మాత్రమే ఓట్లను తొలగించారని కృష్ణారెడ్డి తెలిపారు. ఈ ప్రక్రియలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వాటి పరిష్కారానికి స్పష్టమైన మార్గాలను కూడా చూపించారని ఆయన గుర్తు చేశారు. ప్రపంచ దేశాల్లో భారతదేశం ముందుండే విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారని అన్నారు. ప్రత్యేక ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ పార్టీ కావాలనే సమస్యను ఉద్భతం చేస్తోందని ఆయన విమర్శించారు.చెన్నమదవనేని నరసింహారాజు సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నూతల శ్రీనివాస్, డాక్టర్ ఉడుగుల సురేష్, నల్ల భూమిరెడ్డి, సంపెల్లి సంపత్ రావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కనుమల్ల గణపతి, ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, వివిధ మండలాల అధ్యక్షులు, మేధావులు తదితరులు పాల్గొన్నారు

రేపు సిరిసిల్లలో తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆవిర్భావ వేడుకలు

ఘనంగా జానపద జాతర, ఫోక్ నైట్ నిర్వహ
హాజరుకానున్న 33 జిల్లాల కళాకారులు, సినీ ప్రముఖులు
విజయవంతం చేయాలని నిర్వాహకుల పిలుపు

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో ఈ నెల 03న మంగళవారం సిరిసిల్ల పట్టణంలో నిర్వహించనున్న 'ఫోక్ ఇండస్ట్రీ ఆవిర్భావ వేడుకలు' ఉత్సవాలను విజయవంతం చేయడానికి భారీ ఏర్పాట్లు పూర్తి కావస్తున్నాయి. తెలంగాణ సాంస్కృతిక వైభవానికి అద్దం పట్టేలా జానపద కళాకారుల జాతరను నిర్వహించేందుకు సన్నాహాలు వేగవంతం చేశారు. ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి వివిధ రకాల జానపద కళాకారులు, గాయకులు, నటీనటులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. ఆవిర్భావ సభ సందర్భంగా పలువురు రాష్ట్ర మంత్రులు, సినీ రంగానికి చెందిన ప్రముఖ కళాకారులు, సాంకేతిక నిపుణులు, మ్యూజిక్ డైరెక్టర్లు, నటీనటులు, డాన్సర్లతో కలిసి అత్యంత వైభవంగా ఖిఫోక్ నైటఖి నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుతూ వస్తున్న జానపద కళలు నేడు అంతర్జాతీయ స్థాయిలో ప్రసిద్ధి చెందుతున్నాయి. ఇక్కడి కళాకారులు రూపొందిస్తున్న జానపద గేయాలు, వీడియోలు నేడు వెండితెర సినిమాలకు ఏమాత్రం తీసిపోని రీతిలో ప్రజాదరణ పొందుతూ, సగటు ప్రేక్షకుల మనసులను దోచుకుంటున్నాయి. గత మూడు దశాబ్దాలుగా జానపద కళలనే నమ్ముకొని వేలాది మంది కళాకారులు తమ జీవితాలను కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో సినిమా పరిశ్రమ తరహాలోనే 'తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ'ని కూడా ప్రభుత్వం అధికారికంగా గుర్తించాలని, కళాకారులకు ప్రత్యేక రాయితీలు కల్పించాలని కోరుతున్నారు. అలాగే కళాకారుల సంక్షేమం, ఫోక్ ఇండస్ట్రీ



అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గత కొంతకాలంగా తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో జానపద రంగానికి పూర్వవైభవం తీసుకురావడానికి, కళాకారుల హక్కుల పరిరక్షణకు అనేక కార్యక్రమాలు రూపుదిద్దుకుంటున్నాయిఈ వేడుకల ఏర్పాట్లకు సంబంధించి కాలేజ్ గ్రౌండ్‌లో వేదిక ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నట్లు సత్తార్ తెలిపారు. నవంబర్ 3, మంగళవారం రోజున జరిగే ఈ ఫోక్ ఇండస్ట్రీ మరియు ఫోక్ వేడుకలకు ప్రజలందరూ పెద్ద సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని అయన కోరారు. సుమారు 4 గంటల పాటు 100 మంది కళాకారులతో అత్యంత వైభవంగా జరగనున్న ఈ గొప్ప జానపద వేడుకలను సిరిసిల్ల ప్రజలు తిలకించాలని పిలుపునిచ్చారు. ఫోక్ ఇండస్ట్రీ కళాకారులకు అందరూ అండగా ఉండాలని ఆకాంక్షి స్తూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ "జై ఫోక్ ఇండస్ట్రీ" నినాదాలతో ఈ ఆహ్వానం పలకడం జరిగిందన్నారు.

విజయవంతం చేయాలి తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ప్రధాన కార్యదర్శి

, ప్రోగ్రాం ఇంచార్జ్ ఎండి సత్తార్ నవంబర్ 3వ తేదీన సిరిసిల్ల కాలేజ్ గ్రౌండ్‌లో తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ మరియు తెలుగు ఫోక్ అసోసియేషన్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఈ వేడుకల ఏర్పాట్లకు సంబంధించి కాలేజ్ గ్రౌండ్‌లో వేదిక ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నట్లు సత్తార్ తెలిపారు.

తంగళ్లపల్లిలో మోడీ దిష్టిబొమ్మ దహనం

.మా ఓటు మా హక్కు...ఓటు చోరీని అరికట్టాలి..
బీజేపీని గద్దె దించాలిఎన్నికల అధికారి జ్ఞానేష్ ను సస్పెండ్ చేయాలి.. సర్ కో ఆర్డినేటర్ టోనీ..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..తంగళ్లపల్లి మండల కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఓటు చోరీకి పాల్పడుతోందని ఆరోపిస్తూ మండల కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన చేపట్టారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు మునిగాల రాజు ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సర్ కోఆర్డినేటర్ ప్రవీణ్ టోనీ, మండల అధ్యక్షుడు మునిగల రాజు లు మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు హక్కు కలిగిన బీసీ,ఎస్సీ, మైనార్టీ వర్గాల ఓట్లను బీజేపీ ప్రభుత్వం తొలగిస్తోందని ఆరోపించారు. తిరిగి అధికారంలోకి రావాలనే దురుద్దేశంతో ఓట్లను తొలగిస్తున్న మోడీని గద్దె దించాలని పిలుపునిచ్చారు. ఢిల్లీ రాంలీలా మైదానంలో రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఓటు చోరీ నిరసన కార్యక్రమానికి మద్దతుగా ఈ దిష్టిబొమ్మ దహనం చేస్తున్నామని, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని



అన్నారు. ఓటు చోరీకి పాల్పడిన ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మునిగాల రాజు,మండల ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింగం,నాయకులు లింగాల భూపతి,ఆనందం, పొన్నాల పరశురాం,జూపల్లి రాజేశ్వరరావు,పెద్దూరు తిరుపతి,సుద్దాల శ్రీనివాస్,సందీప్,హరిక రెడ్డి,పోతరాజు కళ, నాగరాజు,గణేష్,పయ్యావుల శ్రీనివాస్,రాజిరెడ్డి,బాబు,మల్లేశం,కరుణాకర్, లక్ష్మణ్, ఎల్ల తిరుపతి,శ్రీశైలం,బండి యుగేందర్,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఐక్యతా దినోత్సవానికి తంగళ్లపల్లి సర్పంచ్ కు ప్రత్యేక ఆహ్వానం

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.దేశ ఐక్యతకు ప్రతీకగా గుజరాత్ రాష్ట్రంలోని ఏక్తా నగర్ లో గల ప్రపంచ ప్రఖ్యాత స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద నిర్వహించిన రాష్ట్రీయ ఏక్తా దివస్ (జాతీయ ఐక్యతా దినోత్సవం) 2026 వేడుకలకు రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి గ్రామ సర్పంచ్ మోర లక్ష్మీరాజం ప్రత్యేక గౌరవ అతిథిగా హాజరై ప్రత్యేక గుర్తింపు పొందారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏటా అక్టోబర్ 31న దేశవ్యాప్తంగా జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలను కేంద్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది గుజరాత్ లోని ఏక్తా నగర్ లో నిర్వహించిన జాతీయ స్థాయి వేడుకలకు దేశం నలుమూలల నుంచి ప్రముఖులు హాజరయ్యారు. ఈ ప్రతిష్టాత్మక వేడుకలకు తెలంగాణ నుంచి, అందులోనూ సిరిసిల్ల నియోజకవర్గం నుంచి తంగళ్లపల్లి సర్పంచ్ మోర లక్ష్మీరాజం కు ప్రత్యేక గౌరవ అతిథిగా ఆహ్వానం రావడం పట్ల తంగళ్లపల్లి మండల వ్యాప్తంగా హర్షం వ్యక్తం అవుతోంది. దేశ ఐక్యత, సమగ్రత, సమైక్యతకు ప్రతీకగా నిర్వహించే ఇలాంటి జాతీయ వేడుకల్లో గ్రామ సర్పంచ్ స్థాయిలో పాల్గొనడం అరుదైన గౌరవంగా భావిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోర లక్ష్మీరాజం మాట్లాడుతూ జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలకు హాజరు కావడం తన జీవితంలో మరపురాని అనుభూతి అని, ఈ అవకాశం కల్పించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. తంగళ్లపల్లి గ్రామానికి ఈ గుర్తింపు రావడం గర్వంగా ఉందని గ్రామస్తులు అభినందనలు తెలిపారు..

మహిళా మోర్చా బలోపేతానికి నూతన కార్యవర్గం ఎంపిక



ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

బీజేపీ మహిళా మోర్చా మండల కార్యవర్గాన్ని ఆదివారం మండల అధ్యక్షురాలు మారవేణి దివ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. పార్టీ బలోపేతం, మహిళా సమస్యల పరిష్కారం, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శులుగా దాసరి లావణ్య, ఎండ్ర ప్రమోద, ఉపాధ్యక్షురాలిగా బర్ల బాబాయి, కార్యదర్శులుగా అలవాల భారతి, కూనబోయిన బాలవ్వలను నియమించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు పార్టీ అభివృద్ధికి, మహిళా మోర్చా విస్తరణకు సమన్వయంతో కృషి చేయాలని అధ్యక్షురాలు మారవేణి దివ్య ఆకాంక్షించారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి నూతన కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేశం, సంతోష్, హరీష్, రాజు, ముత్తవ్వ ఉన్నారు.

సిరిసిల్ల వార్త

సాగునీటి కోసం సైకిల్ యాత్ర

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చి రైతులకు సాగునీరు అందించాలని, మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు పూర్తి చేసి కన్నెపల్లి పంపులను ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన 400 కిలోమీటర్ల మహా సైకిల్ యాత్ర ఐదో రోజు ఆదివారం ఇల్లంతకుంటకు చేరుకుంది. చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధర ఎక్స్ రోడ్ వద్ద మాజీ ఎమ్మెల్యే నుంకె రవిశంకర్ యాత్రను ప్రారంభించారు. బోయినపల్లి,కొదురుపాక మీదుగా మిడ్ మానేరు రిజర్వాయర్‌ను సందర్శించి,మాన్వాడ మీదుగా ఇల్లంతకుంటకు చేరుకున్నారు. ఈ సందర్భంగా యాత్ర నిర్వాహకులు మాట్లాడుతూ గోదావరిలో నీటి లభ్యత ఉన్నప్పటికీ కాళేశ్వరం పంప్‌హౌస్‌లను పూర్తిస్థాయిలో వినియోగించకపోవడంతో రైతులు సాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మేడిగడ్డ వద్ద దిగువకు వెళ్తున్న నీటిని వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మేడిగడ్డ మరమ్మతులు వెంటనే పూర్తి చేసి కన్నెపల్లి పంపులను ప్రారంభించాలని,కాళేశ్వరం ప్రాజెక్టులోని అన్ని రిజర్వాయర్లు,పంప్‌హౌస్‌లను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. గోదావరిఖని పట్టణ అధ్యక్షుడు బొడ్డు రవీందర్,పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో సాగుతున్న ఈ యాత్రలో కాశీపాక వాసు,ఆరెపల్లి సురేష్, ముత్యం లక్ష్మణ్ గౌడ్,పారుపల్లి అనిల్,మేకల నవీన్,గుండబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షుడిగా తిరుపతి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండల విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షుడి ఎన్నికలు ఆదివారం ఉత్కంఠ భరితంగా సాగాయి. మండల కేంద్రములో నిర్వహించిన ఎన్నికల్లో దేశరాజు తిరుపతి అధ్యక్షుడిగా విజయం సాధించారు. మొత్తం 373 ఓట్లు పోలవగా,దేశరాజు తిరుపతికి 218 ఓట్లు,ప్రత్యర్థి తిప్పారపు సంతోష్‌కు151ఓట్లు వచ్చాయి. దీంతో తిరుపతి 67 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. మరో రెండు ఓట్లు చెల్లనివిగా ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఎన్నికల అధికారులుగా పదవీ విరమణ ఉపాధ్యాయులు తుంకుంట మోహన్ రెడ్డి,కోయ్యడ రాజయ్య వ్యవహరించారు. ఎన్నికల కోఆర్డినేటర్లుగా ఎర్రోజు సత్యం,తిప్పారపు స్వామి బాధ్యతలు నిర్వహించారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం విజయం సాధించిన దేశరాజు తిరుపతికి సంఘం సభ్యులు,అభిమానులు అభినందనలు తెలిపారు.

విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షుడిగా తిరుపతి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండల విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షుడి ఎన్నికలు ఆదివారం ఉత్కంఠ భరితంగా సాగాయి. మండల కేంద్రములో నిర్వహించిన ఎన్నికల్లో దేశరాజు తిరుపతి అధ్యక్షుడిగా విజయం సాధించారు. మొత్తం 373 ఓట్లు పోలవగా,దేశరాజు తిరుపతికి 218 ఓట్లు,ప్రత్యర్థి తిప్పారపు సంతోష్‌కు151ఓట్లు వచ్చాయి. దీంతో తిరుపతి 67 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. మరో రెండు ఓట్లు చెల్లనివిగా ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఎన్నికల అధికారులుగా పదవీ విరమణ ఉపాధ్యాయులు తుంకుంట మోహన్ రెడ్డి,కోయ్యడ రాజయ్య వ్యవహరించారు. ఎన్నికల కోఆర్డినేటర్లుగా ఎర్రోజు సత్యం,తిప్పారపు స్వామి బాధ్యతలు నిర్వహించారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం విజయం సాధించిన దేశరాజు తిరుపతికి సంఘం సభ్యులు,అభిమానులు అభినందనలు తెలిపారు. .

జగిత్యాలలో ఈపీఎఫ్ఓ కార్యాలయం ఏర్పాటు చేయాలి

బీజేపీ బీడీ కార్మిక సెల్ వినతి


జగిత్యాల టౌన్,ప్రభాత వార్త : జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈపీఎఫ్ఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ఇందూర్ లోక్ సభ సభ్యులు ధర్మపురి అరవింద్ కు బీజేపీ బీడీ కార్మిక సెల్ నాయకులు ఆదివారం వినతిపత్రం అందజేశారు.జిల్లా కన్వీనర్ కట్టా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కార్మికులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో లక్షలాది మంది మహిళా బీడీ కార్మికులు, ప్యాకర్స్, చాటింగ్, బట్టీ కార్మికులు, కమిషన్ ఏజెంట్లు బీడీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు.ప్రస్తుతం ఈపీఎఫ్ఓ రీజినల్ కార్యాలయాలు కరీంనగర్, నిజామాబాద్ లో ఉండటంతో చిన్న చిన్న పనులకు కూడా కార్మికులు పని మానుకొని, కుటుంబాన్ని వదిలి అక్కడికి వెళ్లాల్సి వస్తోందన్నారు. డెత్ సర్టిఫికెట్, జెన్యూనిటీ సర్టిఫికెట్ వంటి పనుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు.అలాగే 1995 చట్టం ప్రకారం 58 ఏళ్లకు రూ.2000 పెన్షన్ వస్తుండగా, 50 ఏళ్లకే తీసుకుంటే



32 కోతతో రూ.1320 మాత్రమే వస్తోందని, కనీస పెన్షన్ ను రూ.1000 నుండి రూ.5000 కు పెంచాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో కోకన్వీనర్ బండారి ప్రభాకర్, బండారి గంగారెడ్డి, హనుమాన్లు, గంగారం, లక్కం సంజీవ్, తోగిటి అంజయ్య, భారత వీలింగారెడ్డి, కమిషన్ ఏజెంట్లు గంగాధర్, రమేష్, కార్మికులు సుధా, పద్మ, రాధిక, సుజాత, సబియా బేగం, మమత, ఆసియా బేగం, పర్వీన్ సుల్తానా, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పండుటాకులకు.. మోసాల కాట్లు

సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ను ఆశ్రయిస్తున్న వృద్ధులు



జగిత్యాల టౌన్,ప్రభాత వార్త: జగిత్యాల జిల్లాలో వృద్ధులను లక్ష్యంగా చేసుకొని జరుగుతున్న మోసాలు, ఆర్థిక దోపిడీలు, ఆస్తి వివాదాల కేసులు, పెన్షన్ డబ్బుల కోసం వేధింపులు, సైబర్ మోసాలు వంటి కారణాల వల్ల వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కన్న పిల్లల చేతిలో ఆస్తి పరంగా మోసపోవడం,, సైబర్ నేరాల బారిన పడి రిటైర్మెంట్ డబ్బులు కోల్పోవడం,ప్రభుత్వం ఇచ్చే వృద్ధాప్య పెన్షన్ డబ్బులు తమకు ఇవ్వాలని కుమారుల దాడులు, వృద్ధుల అనుమానాస్పద ఆత్మ హత్యలు జిల్లాలో కలకలం రేపుతున్నాయి. జిల్లాలో ప్రతి నెలా వృద్ధులు వివిధ కేసుల పరిష్కారం కోసం దాదాపు 30 కి పైగా అటు పోలీస్ స్టేషన్ లలో, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల్లో ఫిర్యాదు లు సమర్పిస్తున్నారు. కొడుకుల, కూతుర్ల నిరాధరణ కు గురైన వృద్ధులు తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, వారి ప్రతి నిధులను ఆశ్రయించగా, వారి సాయం తో ఫిర్యాదుల సమర్పణ తో ఆర్డీవో ల,, కలెక్టర్ వద్ద కవయో వృద్ధుల సంరక్షణ చట్టం కింద కేసులు నమోదు అవుతున్నాయి

వృద్ధుల ఫిర్యాదులపై సత్వరం చర్యలు తీసుకోవాలి

హరి అశోక్ కుమార్, జిల్లా అధ్యక్షులు, తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్, జగిత్యాల జిల్లా.

జిల్లాలో వివిధ వేధింపులు, దాడులు ఎదుర్కొంటున్న వృద్ధులు చేసే ఫిర్యాదు లపై పోలీస్ అధికారులు,వయో వృద్ధుల సంరక్షణ ట్రిబ్యునల్ చైర్మన్ లు అయిన ఆర్డీవో లు సత్వర చర్యలు తీసుకోవాలి. వృద్ధులు ఎక్కడ ఆత్మ హత్యలకు పాల్పడినా పోలీసు అధికారులు తప్పనిసరిగా విచారణ చేసి తగు చర్యలు చేపట్టాలి. పిల్లల చేతుల్లో నిరా ధరణ కు గురైన వృద్ధులు మా అసోసియేషన్ ను ఆశ్రయిస్తున్నారు.. వారి కొడుకులు, కోడళ్ళను, కూతుర్లను పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తు పరిష్కరిస్తున్నాం. కౌన్సిలింగ్ ఇచ్చినా మారని వారిపై ట్రిబ్యునల్స్ లో కేసులు పెట్టిస్తున్నాం. దూర ప్రాంతాల్లో నుంచి వచ్చే వృద్ధులకు భోజన సౌకర్యాలు కల్పిస్తున్నాం. ఇటీ వల వృద్ధుల సంరక్షణ కోసం ప్రత్యేక చట్టం తెచ్చిన సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లకు మా సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు.

ప్లాస్టిక్‌కు స్వస్తి పలుకుదాం.. జ్యూట్ బ్యాగులను ప్రోత్సహిద్దాం!

కౌన్సిలర్ బోయిన్పల్లి ప్రశాంత్ రావు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త: ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని కౌన్సిలర్ బోయిన్పల్లి ప్రశాంత్ రావు పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ నివారణ ఉద్యమకర్త అడ్వకేట్ నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ధరూర్ క్యాంప్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామాలయం గ్రౌండ్ వద్ద జ్యూట్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వార్డు కౌన్సిలర్ బోయినిపెల్లి ప్రశాంత్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ప్లాస్టిక్ కవర్ల వినియోగం పర్యావరణానికి తీవ్ర హాని కలిగిస్తోందని, భూమి, నీరు, జీవరాశులపై ప్రతికూల ప్రభావం చూపుతోందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఒకసారి ఉపయోగించి పారవేసే ప్లాస్టిక్ వస్తువులకు దూరంగా ఉండాలని సూచించారు.అనంతరం జ్యూట్ బ్యాగులను పంపిణీ చేసి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ధరూర్ క్యాంప్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గాడిపల్లి చంద్రశేఖర్ గౌడ్, అసోసియేషన్ సభ్యులు, వాకర్స్ పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం సభ్యులకు తేనీటి విందు ఏర్పాటు చేశారు.జ్యూట్ బ్యాగులను వాడుదాం.. ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికడదాం.. పచ్చని పర్యావరణాన్ని భావితరాలకు అందిద్దాం!



పూడూరు శివారులో ఘోర రోడ్డు ప్రమాదం..

కంటైనర్ లారీ ఢీకొని కారు డ్రైవర్ మృతి, భార్యకు గాయాలు



కొడిమ్యాల, ప్రభాతవార్త: కరీంనగర్–నిజామాబాద్ జాతీయ రహదారి (విబీ563)పై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కొడిమ్యాల మండలం పూడూరుగ్రామ శివారులో ఆదివారం ఉదయం సుమారు 7.30 గంటల సమయంలో కంటైనర్ లారీ, కారు బలంగా ఢీకొన్న ఘటనలో కరీంనగర్‌కు చెందిన హరీష్ మొట్టవాని (52) మృతి చెందగా, ఆయన భార్య రియా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్‌కు చెందిన హరీష్ మొట్టవాని తన భార్య రియాతో కలిసి టాటా నెక్సాన్ కారులో (గిళీ 09 నీజూ 4393) కరీంనగర్ నుంచి నిజామాబాద్ వైపు ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో పూడూరు గ్రామ శివారులోని విబీ563పైకి చేరుకోగానే కరీంనగర్ వైపు నుంచి వస్తున్న కంటైనర్ లారీ (గిళీ 07 గీనీ 9569) కారును బలంగా ఢీకొట్టింది. మహారాష్ట్రకు చెందిన ఉత్రేశ్వర్ అనే వ్యక్తి నడుపుతున్న కంటైనర్ లారీ అతివేగంగా, అజాగ్రత్తగా నడపడం వల్లే ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న హరీష్‌కు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే కరీంనగర్‌లోని రెనే ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఆయన మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఆయన భార్య రియాకు గాయాలయ్యాయి. మృతుడి సోదరుడు తేజోవాన్ మొట్టవాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కంటైనర్ లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు కొడిమ్యాల ఎస్సై ఏ. నరేష్ కుమార్ వెల్లడించారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.



చోరీ బాధిత కుటుంబానికి జీవన్ రెడ్డి ఆర్థిక చేయూత

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీలో తెలంగాణ భవన్‌లో పనిచేస్తున్న గంగాధర్ ఇంట్లో ఇటీవల చోరీ జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, తీళిళీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి బాధిత కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, కష్టకాలంలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. జీవన్ రెడ్డి వెంట జగిత్యాల మున్సిపల్ కౌన్సిలర్ దేవేందర్ నాయక్, శ్రీరాముల గంగాధర్ తదితరులున్నారు.

బీర్పూర్ మండలంలో రవాణా కష్టాలు తీర్చండి..

ఎంపీకి బీజేపీ నాయకులు, రైతుల విజ్ఞప్తి



బీర్ పూర్ ప్రభాత వార్త. జగిత్యాల జిల్లా, బీర్పూర్ మండల పరిధిలోని కండ్లపల్లి నుండి మంగేళ పెద్దమ్మ గుడి వరకు మరియు పెద్దమ్మ గుడి మంగేళ నుండి రంగసాగర్ వరకు సుమారు 5 కిలోమీటర్ల మేర నూతన రహదారి నిర్మాణాన్ని చేపట్టాలని కోరుతూ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్‌కు, బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బోగ శ్రావణి నాయకత్వంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామస్తులు మరియు బీజేపీ నాయకులు మాట్లాడుతూ... కండ్లపల్లి, మంగేళ, రంగసాగర్ గ్రామాలు మారుమూల ప్రాంతాల్లో ఉండటం వల్ల నేటికీ సరైన రహదారి, రవాణా సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన రహదారి సరిగ్గా లేకపోవడంతో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడానికి, రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను సొసైటీ గోదాములకు తరలించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే అత్యవసర సమయాల్లో వైద్య సేవలు పొందడంలోనూ, మంగేళ గ్రామ పరిసరాల్లోని పురాతన ఆలయాలకు వెళ్లే భక్తులకు కూడా రాకపోకలు కష్టతరంగా మారాయని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధి మరియు రైతుల ఆర్థిక పురోగతిని దృష్టిలో ఉంచుకొని, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన (శిలీబిళీ) పథకం కింద తక్షణమే నిధులు మంజూరు చేసి, ఈ 5 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని వారు ఎంపీని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా జగిత్యాల జిల్లా అధ్యక్షులు నారపాక అశోక్, బీర్పూర్ మండల బీజేపీ అధ్యక్షులు ఆడెపు నర్సయ్య, బీజేపీ జిల్లా కార్యదర్శి పాత రమేష్, మామిడి పెల్లి లింగన్న, కొమిరెల్లి, గంగాధర్ మరియు పలువురు బీజేపీ నాయకులు మంగేళ, కండ్లపల్లి, రంగసాగర్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య స్కాలర్‌షిప్ టాలెంట్ టెస్ట్‌కు 15,615 మంది విద్యార్థుల హాజరు

.విద్యార్థులకు అభినందనలు తెలిపిన శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత రమేష్ రెడ్డి.

కరీంనగర్,ప్రభాతవార్త



ప్రతినిధి : ఉత్తర తెలంగాణలో విద్యారంగంలో గుర్తింపు పొందిన శ్రీ చైతన్య ఇంటర్మీడియట్ విద్యాసంస్థల ఐఐటీ-నీట్ అకాడమీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి, వారిని ఉన్నత విద్య వైపు ప్రోత్సహించాలనే లక్ష్యంతో నవంబర్ 1వ తేదీన నిర్వహించిన శ్రీ చైతన్య స్కాలర్‌షిప్ టాలెంట్ టెస్ట్-2026కు 15,615 మంది విద్యార్థులు హాజరయ్యారు.శ్రీ చైతన్య విద్యాసంస్థలకు చెందిన తొమ్మిది కళాశాలల్లో ఈ పరీక్షను అత్యంత విజయవంతంగా నిర్వహించారు. ఊహించని రీతిలో భారీ సంఖ్యలో విద్యార్థులు ఈ ప్రతిభా పరీక్షకు హాజరుకావడం పట్ల శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత రమేష్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులందరికీ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉత్తర తెలంగాణ వ్యాప్తంగా విద్యార్థులు స్కాలర్‌షిప్ టాలెంట్ టెస్ట్‌పై చూపిన ఆసక్తి, ఉత్సాహం ఎంతో సంతోషాన్ని కలిగించాయని పేర్కొన్నారు. విద్యార్థులను ఈ పరీక్షకు హాజరయ్యేలా ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, పాఠశాలల కరస్పాండెంట్లకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు ప్రతిభ ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితుల కారణంగా నాణ్యమైన విద్యకు దూరమవుతున్న విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉన్నత ఆశయంతో ఈ పరీక్షను నిర్వహించినట్లు తెలిపారు. ప్రతిభ ఆధారంగా ఎంపికైన విద్యార్థులకు 100 శాతం ఉచిత విద్యతో పాటు ప్రత్యేక రాయితీలు కల్పించనున్నట్లు వెల్లడించారు. ఐఐటీ-జేఈఈ మెయిన్స్, నీట్, ఎప్‌సెట్ వంటి పోటీ పరీక్షలకు నాణ్యమైన శిక్షణ అందిస్తూ, కార్పొరేట్ స్థాయి ఇంటర్మీడియట్ విద్యను అందించడమే తమ లక్ష్యమని వివరించారు.ఈ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు ప్రకటించారు. మొదటి బహుమతిగా ల్యాప్‌టాప్, 2వ స్థానం నుంచి 10వ స్థానం వరకు సాధించిన విద్యార్థులకు ట్యాబ్‌లను అందించనున్నారు.అలాగే పరీక్షకు హాజరైన విద్యార్థులందరికీ కూపన్లు అందజేసి నిర్వహించిన లక్కీ డ్రాలో ఎంపికైన విజేతలకు ప్రోత్సాహక బహుమతులుగా స్మార్ట్ టీవీ, సైకిల్, సెల్‌ఫోన్‌లను అందజేశారు.లక్కీ డ్రా విజేతలు:1. మొదటి బహుమతి: ఏ. రేవంత్ – జెడ్పీహెచ్ఎస్, తిమ్మాపూర్. 2. రెండవ బహుమతి: చెన్నోజు సమన్వీ – కేరళ హైస్కూల్, ధర్మపురి. 3. మూడవ బహుమతి: గోకర్ల తన్వీజ – జెడ్పీహెచ్ఎస్, మంచిర్యాల. 4. ప్రత్యేక బహుమతి: బి. మణిదీప్ – జెడ్పీహెచ్ఎస్, గుర్రాలగొంది.స్కాలర్‌షిప్ టాలెంట్ టెస్ట్ ఫలితాలను మూడు నుంచి నాలుగు రోజుల్లో ప్రకటించి విద్యార్థులకు తెలియజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య కళాశాలల సెక్రెటరీ సాయి చైతన్య రెడ్డి, డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, జూనియర్ కళాశాలల డీన్ జగన్ మోహన్ రెడ్డి, శ్రీ చైతన్య కళాశాల ప్రిన్సిపాల్స్, ఎజిఎమ్ శ్రీనివాస్ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నితిన్ నబిన్ రాకకు కరీంనగర్‌లో భారీ ఏర్పాట్లు.

5న గాంధీబొమ్మ నుంచి కమాన్ వరకు మహా పాదయాత్ర

50 వేల మందితో జనసమీకరణకు బండి సంజయ్ లక్ష్యం.పార్టీ నేతలకు దిశానిర్దేశం

కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త :



బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఈ నెల 5న కరీంనగర్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా గాంధీబొమ్మ నుంచి కమాన్ వరకు నిర్వహించనున్న మహా పాదయాత్రను కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతం చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పాదయాత్ర వైశ్యభవన్, టవర్ సర్కిల్, శాస్త్రి రోడ్డు మీదుగా కమాన్ వరకు కొనసాగనుంది. ఈ కార్యక్రమానికి 50 వేల మందిని సమీకరించాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు బండి సంజయ్ వెల్లడించారు. కరీంనగర్ నగర, జిల్లా నాయకులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి నాయకుడు తన స్థాయికి తగినట్లుగా కార్యకర్తలు, ప్రజలను సమీకరించాలని, ఎంతమందిని తీసుకురాగలరో స్పష్టంగా చెప్పాలని సూచించారు. డివిజన్ల వారీగా ఇన్‌ఛార్జీలను నియమించి, ఫ్లెక్సీలు, హోర్డింగులతో నగరంలో సందడి వాతావరణం కల్పించాలని, ప్రసార మాధ్యమాలు, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు.కాంగ్రెస్ కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే ర్యాలీలుదేశవ్యాప్తంగా 40 ప్రాంతాల్లో భారీ ర్యాలీలు నిర్వహిస్తున్నామని బండి సంజయ్ పేర్కొన్నారు. తెలంగాణలో హైదరాబాద్‌తో పాటు కరీంనగర్‌లోనూ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఓటరు జాబితా సవరణపై కాంగ్రెస్ అనవసర రాద్ధాంతం చేస్తోందని విమర్శించారు. దేశంలో మరణించిన వారి ఓట్లు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన ఓట్లు, శాశ్వతంగా వలస వెళ్లినవారి ఓట్లు, ఆచూకీ లేని ఓట్లను తొలగించకూడదా? అని ప్రశ్నించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని, అక్రమంగా ఓటు హక్కు పొందినవారి పేర్లను తొలగించాలని అన్నారు.విదేశీ శక్తుల సహకారంతో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై సుప్రీంకోర్టు కూడా సమర్థనీయమైన అభిప్రాయం వ్యక్తం చేసిందని పేర్కొన్నారు.అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలునగరంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలని బండి సంజయ్ స్పష్టం చేశారు. అనుమతులు, భూముల వ్యవహారాల్లో ఎవరిపైనా ఆరోపణలు వచ్చినా ఉపేక్షించేది లేదన్నారు. కార్పొరేటర్లపై చిన్నపాటి అవినీతి ఆరోపణలు వచ్చినా బ్లాక్‌లిస్ట్‌లో పెడతానని హెచ్చరించారు. దుకాణాల వద్ద వసూళ్లకు పాల్పడినా, డబ్బులు డిమాండ్ చేసినా కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రజల వద్ద నుంచి డబ్బులు తీసుకుంటే వారి మద్దతును కోల్పోవడమే కాకుండా పార్టీకి కూడా నష్టం జరుగుతుందని హితవు పలికారు.కరీంనగర్ నగర నాయకులపై అసంతృప్తిపార్టీ కోసం నాయకులు, కార్యకర్తలు నిరంతరం ప్రజల్లో ఉండాలని బండి సంజయ్ సూచించారు. ఎన్నికల్లో ఓటమి ఎదురైనంత మాత్రాన ఇంటికే పరిమితం కావడం సరికాదన్నారు. పార్టీ టికెట్ ఇచ్చి, ఎన్నికల ఖర్చులకు సహకరించి, ప్రచారం చేసినా కొందరు నాయకులు క్రియాశీలకంగా వ్యవహరించడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ ఎవరి మీదా ఆధారపడి ఉండదని, పార్టీని బ్లాక్‌మెయిల్ చేసే ధోరణిని సహించబోమని స్పష్టం చేశారు.ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో జనసమీకరణ ఆశాజనకంగా ఉందని, మండలాల వారీగా సమావేశాలు, ప్రచార కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. మహిళా మోర్చా సమావేశాలు కూడా విజయవంతమయ్యాయని పేర్కొన్నారు. అయితే కరీంనగర్ నగరంలో పార్టీ కార్యక్రమాల నిర్వహణ, జనసమీకరణ విషయంలో ఆశించిన స్థాయిలో స్పందన లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సిరిసిల్లలో పార్టీకి బలమైన కార్యకర్తల బలం ఉందని, అక్కడి నాయకులు అనేక కేసులను ఎదుర్కొంటూ పార్టీ కోసం పనిచేస్తున్నారని గుర్తుచేశారు.ప్రతి ఒక్కరూ ఆత్మపరిశీలన చేసుకోవాలని, పార్టీ తనకేమిచ్చిందని కాకుండా పార్టీ కోసం తానేం చేస్తున్నానని ప్రశ్నించుకోవాలని సూచించారు. గ్రామాలు, మండలాల్లో మరుగ్గా పనిచేసే నాయకులకు పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని చెప్పారు. నితిన్ నబిన్ పర్యటనను విజయవంతం చేసేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, మాజీ మేయర్ డి. శంకర్, బాస సత్యనారాయణ, నల్లాల ఓదేలు, కోమల ఆంజనేయులు, గుజ్జు శ్రీను, రమేశ్, బోయినిపల్లి ప్రవీణ్ రావు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పారువెల్ల గ్రామంలో బాలుడి మృతి

మానకొండూర్, ప్రభాతవార్త

:(గన్నేరువరం) గన్నేరువరం మండలం పారువెల్ల గ్రామంలో ఎలుక జశ్వంత్ యాదవ్(11) సంవత్సరాల బాలుడు మృతి చెందడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ విషాదకర ఘటన స్థానికులను కలచివేసింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, బాలుడి తల్లి రజిత వ్యవసాయ పనుల నిమిత్తం బయటకు వెళ్లగా, ఇంట్లో ఒంటరిగా ఉన్న జశ్వంత్ అపస్మారక స్థితిలో కనిపించాడు.స్థానికులు వెంటనే బాలుడిని ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు.కుటుంబ సభ్యుల కథనం ప్రకారం, జశ్వంత్ తండ్రి ఎలుక నర్సయ్య ఏడాది క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. నేడు కుమారుడు మృతి చెందడంతో కుటుంబంలో తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. బాలుడి మృతికి గల ఖచ్చితమైన కారణాలు తెలియాల్సి ఉండగా, పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

కరీంనగర్ వార్త

రామగుండం పర్యటనకు వెళ్తున్న హరీష్ రావుకు స్వాగతం పలికిన గంగుల.

కరీంనగర్, ప్రభాతవార్త



:రామగుండం పర్యటనకు వెళ్తున్న మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుకు కరీంనగర్ నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు హరీష్ రావుకు స్వాగతం పలికి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ నగర శాఖ అధ్యక్షుడు చల్లా హరిశంకర్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని హరీష్ రావుకు స్వాగతం పలికారు.

ఢిల్లీలో ఓటు బచావో దేశ్ బచావో ర్యాలీలో పాల్గొన్న కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.

కరీంనగర్, ప్రభాతవార్త



:ఎఐసిసి పిలుపు మేరకు ఓటు చోరీ పై ఓటు బచావో దేశ్ బచావో ర్యాలీ రాంలీలా మైదాన్ లో బహిరంగ సభకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుండి తరలివచ్చిన నాయకులు కార్యకర్తలతో భారీ ర్యాలీ బహిరంగ సభ నిర్వహించారు.ఈ ర్యాలీ,బహిరంగ సభలో రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే,ప్రియాంక గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో పాటు అన్ని రాష్ట్రాల నాయకులు, కార్యకర్తలు మరియు కరీంనగర్ సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

కేసిఏఫ్ఎఫ్ఏ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

కరీంనగర్ ప్రభాతవార్త



: కరీంనగర్ కన్స్యూమర్ ఫీల్డ్ పోర్స్ అసోసియేషన్ (కేసిఏఫ్ఎఫ్ఏ) నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం కరీంనగర్‌లోని శుభమంగళ బ్యాంకెట్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడిగా అక్కు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా రమేష్, కోశాధికారిగా కొలిపాక వినేష్, కార్యదర్శిగా శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా సరీన్ ప్రమాణ స్వీకారం చేశారు.కమిటీ సభ్యులుగా సంపత్, రాజేష్, మధు, వెంకటేష్, రాజు స్వస్తిక్, రంగవేణి శ్రీను,రాము, అనిల్, సాయి కోయాస్,రవి సన్‌సోలైట్, సంతోష్ ప్రమాణ స్వీకారం చేశారు.ప్రమాణ స్వీకారం అనంతరం జరిగిన సమావేశంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు పిట్టల మధు మాట్లాడుతూ, సభ్యులందరూ ఐక్యంగా పనిచేస్తూ అసోసియేషన్ సభ్యుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తూ సమిష్టిగా మనమందరం అసోసియేషన్ ముందుకు నడిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో,మీడియా కన్వీనర్ చిట్టిమల్ల మహేందర్, కాడర్ల శ్రీనివాస్, నాగరాజు, రాజు, అనిల్ కుమార్, మల్లిక్ తదితరులు పాల్గొన్నారు.

సిఈసి జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి..

యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షుడు బుడిగే శ్రీకాంత్

....జమ్మికుంట టౌన్ ప్రభాత వార్త

;సిఈసి జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలనీ యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షుడు బుడిగే శ్రీకాంత్ అన్నారు.రాహుల్ గాంధీ నేతృత్వంలో ఢిల్లీ రాంలీలా మైదానంలో చేపట్టిన మహా మార్చ్ కీ మద్దతుగా యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోనీ గాంధీ చౌరస్తాలో శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమనేని పరుశురాం రావు, పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపెల్లి నాగరాజు మాట్లాడుతూ:దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగ విలువలను బలహీనపరిచే విధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని తీవ్రంగా విమర్శించారు. ప్రజల ఓట్లతో అధికారంలోకి రావాల్సిన ప్రభుత్వం, ఓటర్ల జాబితాల ప్రక్షాళన పేరుతో అర్హులైన పౌరుల ఓటు హక్కుకు నష్టం కలిగించే పరిస్థితులు ఎందుకు సృష్టిస్తోందని ప్రశ్నించారు.ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలని, ప్రజల ఓటే ప్రభుత్వాల అధికారానికి పునాది అని పేర్కొన్నారు. అలాంటి ఓటు హక్కును కాపాడాల్సిన కేంద్ర ఎన్నికల సంఘం తన స్వతంత్రతను నిరూపించుకోవాల్సిన సమయంలో, దాని పనితీరుపై దేశవ్యాప్తంగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తోందనే విమర్శలకు ఎన్నికల సంఘం తన పారదర్శక చర్యలతో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.సిఈసి జ్ఞానేష్ కుమార్‌ను ఉద్దేశించి ఎన్నికల సంఘం అనేది కేంద్ర ప్రభుత్వానికి అనుబంధ సంస్థ కాదని, అది భారత రాజ్యాంగం ద్వారా ఏర్పాటైన స్వతంత్ర సంస్థ అని గుర్తుంచుకోవాలన్నారు. అధికారంలో ఉన్న పార్టీ ప్రయోజనాల కంటే రాజ్యాంగం, ప్రజల ఓటు హక్కు, ప్రజాస్వామ్య విలువలే అత్యున్నతమని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘంపై ప్రజలకు నమ్మకం కల్పించడంలో విఫలమైతే ఆ పదవిలో కొనసాగడానికి నైతిక హక్కు ఏమిటని ప్రశ్నించారు. జ్ఞానేష్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పేరుతో అర్హులైన ఓటర్ల హక్కులను ప్రమాదంలోకి నెట్టకూడదని ఓటర్ల జాబితాలో తప్పులను సరిచేయడం పేరుతో నిజమైన భారతీయ పౌరుల ఓట్లను తొలగించే పరిస్థితి ఏర్పడితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఒక పౌరుడి ఓటు తొలగించే ముందు సరైన విచారణ, స్పష్టమైన కారణం, నోటీసు, అభ్యంతరాలు తెలిపే అవకాశం తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. ఓటు హక్కును కాపాడాల్సిన ఎన్నికల సంఘమే ఓటర్లలో భయాందోళనలు సృష్టించే పరిస్థితికి కారణం కాకూడదన్నారు.కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశవ్యాప్తంగా కోట్లాది ఓట్ల తొలగింపునకు సంబంధించిన ప్రకటనలు చేసిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తక్షణమే పూర్తి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. తొలగించిన ఓట్లలో ఎంతమంది అనర్హులు? ఎంతమంది



నిజమైన ఓటర్లు? ఎంతమంది విదేశీ అక్రమ చొరబాటుదారులుగా గుర్తించబడ్డారు? ఎంతమందిపై చర్యలు తీసుకున్నారు? ఎంతమందిని బహిష్కరించారు? అనే ప్రశ్నలకు గణాంకాలతో సహా సమాధానం చెప్పాలని నిలదీశారు. కోట్లాది ఓట్లు తొలగించామని చెప్పడం సులభమే కానీ, ఆ తొలగింపునకు సంబంధించిన పూర్తి ఆధారాలు ప్రజల ముందుంచడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టపరమైన మార్పులపై కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని, నియామక ప్రక్రియలో రాజకీయ ఆధిపత్యానికి అవకాశం కల్పించే విధానాలను సమీక్షి ంచాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషనర్లకు కల్పించిన చట్టపరమైన రక్షణలు, జవాబుదారీతనం విషయంలోనూ పారదర్శకత ఉండాలన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే గుర్తుంచుకునే విధానాన్ని విడనాడాలని, ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానం చెప్పాలని, రాజ్యాంగ సంస్థల స్వతంత్రతను గౌరవించాలని హితవు పలికారు. దేశంలో ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరుగుతున్నాయనే నమ్మకాన్ని ప్రజల్లో కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై, ఎన్నికల సంఘంపై ఉందన్నారు.రాహుల్ గాంధీ నేతృత్వంలో, దేశవ్యాప్తంగా సాగుతున్న ఓటు హక్కు పరిరక్షణ కోసం ప్రజల ఓట్లను కాపాడేంత వరకు, రాజ్యాంగాన్ని రక్షించుకునే వరకు ఈ పోరాటం ఆగదని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీపతి నరేష్, ఒగ్గు రమేష్, చందా రాజు, తెలంగాణ ఉద్యమకారుడు అన్నం ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసాల రామస్వామి యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మహేష్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు పంజాల అజయ్, గొడుగు మానస, పాతకాల రమేష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్, రాచపల్లి సాగర్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, జమ్మికుంట మండల మహిళా అధ్యక్షురాలు తోట స్వప్న, పిడుగు భాగ్య, కాంగ్రెస్ పార్టీ వివిధ గ్రామాల అధ్యక్షులు, సేవాదళ్ పట్టణ అధ్యక్షులు బండి పవన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్, లింగారావు, తిరుపతి రెడ్డి, అజయ్, రమేష్, ప్రవీణ్, ఆశోక్, ప్రశాంత్, నాగరాజు, జావిద్, అస్రఫ్, చందు, రాకేష్, సంపత్, వెంకటేష్ కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దల మాట.. చద్ది మూట

హుజురాబాద్‌లో 70 ఏళ్ల దాటిన వృద్ధులకు ఘన సన్మానం

ఆదర్శంగా నిలిచిన ఖిమార్నింగ్ వాక్ ఫ్రెండ్స్‌ఖి కార్యక్రమం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:‘

‘పెద్దల మాట.. చద్ది మూట‘‘ అనే సామెతను అక్షరాలా నిజం చేస్తూ, జీవితంలో ఎంతో అనుభవాన్ని, జ్ఞానాన్ని గడించిన వృద్ధులను గౌరవించుకునే గొప్ప సంస్కృతిని హుజురాబాద్ పట్టణంలో కళ్లకు కట్టినట్లు చూపించారు. పట్టణానికి చెందిన ఖిమార్నింగ్ వాక్ ఫ్రెండ్స్‌ఖి అసోసియేషన్ ఆధ్వర్యంలో 70 సంవత్సరాలు దాటిన పెద్దలను ఆదివారం ఘనంగా సన్మానించారు.సాధారణంగా వయసు మీద పడిన తర్వాత ‘‘మా కాలం అయిపోయింది‘‘ అని నిరాశలో ఉండే పెద్దల్లో ఈ సన్మాన కార్యక్రమం కొత్త ఉత్సాహాన్ని, జవసత్వాలను నింపింది. ‘‘మీరు మాకు అవసరం, మీ అనుభవం మా తరానికి దారిదీపం‘‘ అని తెలియజేస్తూ, కేవలం శాలువా కప్పి దండ వేయడమే కాకుండా వారి ఆత్మగౌరవాన్ని నిర్వాహకులు సమున్నతంగా నిలబెట్టారు. ఖిమార్నింగ్ వాక్ ఫ్రెండ్స్‌ఖి అనే పేరుకు తగ్గట్టుగానే, ఆ పెద్దల జీవితంలో వారు ఒక కొత్త ఉదయాన్ని తీసుకువచ్చారు. వయసు అనేది కేవలం లెక్క మాత్రమేనని, ఉత్సాహమే అసలైన యవ్వనం అని నిరూపించిన ఈ కార్యక్రమం ప్రతి ఊరికి ఆదర్శంగా నిలిచిందని శ్రీనివాస్ రెడ్డి పలకల తదితరులు కొనియాడారు. ఈ విశేష



సన్మాన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు వేదికను అలంకరించారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ సిరంశెట్టి వీరయ్య, సీనియర్ న్యాయవాదులు కేసరి శేషయ్య, కంకణాల భగవాన్ రెడ్డి, ఆవునూరి సమ్మయ్య, కాళ్ల నారాయణ, డాక్టర్ ముక్క కృష్ణమూర్తి, మేకల రాజిరెడ్డి, రిటైర్డ్ ఎస్ఐ సుధాకర్ రావు, వేల్పుల రత్నం, పలకల ఈశ్వర్ రెడ్డి, చీటీ ప్రహ్లాద రావు, బెదరకోట జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు ఈ గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నిర్వాహకులు ఖిమార్నింగ్ వాక్ ఫ్రెండ్స్‌ఖి ప్రతినిధులు వర్ధినేని రవీందర్ రావు, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ తదితరులు వేదికపై ఆసీనులయ్యారు. 70 ఏళ్ల దాటిన పెద్దలు నడిచిన దారి భవిష్యత్ తరాలకు ఒక పెద్ద బడి లాంటిదని, ఈ కార్యక్రమాన్ని ఇంత అందంగా అమలు చేసిన మార్నింగ్ వాక్ ఫ్రెండ్స్ నిర్వాహకులకు పలువురు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

కేబుల్ వైర్ చోరికి పాల్పడ్డ..గుర్తుతెలియని వ్యక్తులపై కేసు నమోదు.

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము చల్లూరు గ్రామములో కలవేని రాజనర్సు చెందిన సోలార్ పవర్ ప్లాంటు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి.గతములో రెండు సార్లు కేబుల్ వైర్లను కత్తిరించుకుపోయారు.అదే విధంగా ఈ నెల 30,31తేదీలలో గుర్తు తెలియని వ్యక్తులు సోలార్ ప్లాంట్ వద్దకు కేబుల్ వైర్ లు కత్తిరించి ఎత్తుకకపోయారని,వాటి విలువ సుమారు 90 వేల వరకు



ఉంటుందని,దీనిపై రాజనర్సు కుమారుడు పోలీస్ స్టేషన్ లో గణేష్ ఫిర్యాదు చేయగా,సంఘటన స్థలాన్ని సీఐ శ్రీనివాస్,ఎస్సైలు పరిశీలించారు.అనంతరం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి ఆదివారం తెలిపారు.

హుజూరాబాద్ వార్త



ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి భూమి పూజ చేసిన మున్సిపల్ చైర్మన్.

..జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డుకు చెందిన కాసూరి స్వరూప మొగిలికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా ఆదివారం ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) భూమి పూజ చేశారు. మున్సిపల్ చైర్మన్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనీ లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బూరుగుపల్లి రాము,రాజేశ్ తదితరులు పాల్గొన్నారు

ఢిల్లీలో ఖిఓట్ బచావో దేశ్ బచావోఖి ర్యాలీ

పాల్గొన్న హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త



:దేశంలో కేంద్ర అధికార పార్టీ బీజేపీ ఓట్ల చోరీకి పాల్పడుతూ రాజ్యాంగ ఉల్లంఘనకు దిగుతోందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆరోపించారు. ఆదివారం న్యూఢిల్లీలోని రాంలీలా మైదానంలో ఇండియా కూటమి, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో జరిగిన ‘ఓట్ బచావో దేశ్ బచావో’ నిరసన కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన చురుగ్గా పాల్గొన్నారు. సమగ్ర ఓటరు సవరణ జాబితా ప్రక్రియలో కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని, ఆ నిర్ణయాలను వెనక్కి తీసుకొని ఆయన వెంటనే రాజీనామా చేయాలని కోరుతూ ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. భారత ఎన్నికల సంఘం ఏటా చేపట్టే సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల చేరిక, అనర్హుల తొలగింపు పారదర్శకంగా జరగాలని, అధికార పార్టీ ప్రయోజనాలకు అనుగుణంగా మార్పులు జరగకూడదన్నది ఇండియా కూటమి ప్రధాన వాదన. ఎన్నికల ప్రక్రియలో స్వతంత్రతను కాపాడాలని, రాజ్యాంగం పౌరులకు కల్పించిన ఓటు హక్కును కాపాడుకునే దిశగా దేశవ్యాప్త చైతన్యం తీసుకురావడానికే ఈ ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టినట్లు కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు.

సైబర్ వలలో చిక్కకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

హుజూరాబాద్‌లో అవగాహన కల్పించిన ఏఎస్ఐ కమ

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:



రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఏమాత్రం నిరక్ష్యం వహించినా మోసపోయే ప్రమాదం ఉందని ఏఎస్ఐ కమల సూచించారు. ఆదివారం హుజూరాబాద్ పట్టణంలో స్థానిక ప్రజలకు సైబర్ మోసాల నివారణపై ఆమె ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ కమల మాట్లాడుతూ... సైబర్ నేరగాళ్లు రకరకాల ప్రయోజనాలు, ఆశలు చూపుతూ ఫోన్లు చేసి ప్రజలను బురిడీ కొట్టించేందుకు ప్రయత్నిస్తుంటారని తెలిపారు. అలాంటి ఫోన్ కాల్స్ పట్ల ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని హితవు పలికారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గుర్తు తెలియని వ్యక్తులకు ఫోన్ల ద్వారా ఓటీపీలు గానీ, వ్యక్తిగత పాస్‌వర్డ్‌లు గానీ తెలియజేయకూడదని స్పష్టం చేశారు. సైబర్ నేరగాళ్లపై ఎలాంటి అనుమానం కలిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రహీం, హోంగార్డు లక్ష్మీనారాయణ, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల కట్టడికి శాఖల మధ్య సమన్వయం కీలకం

అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు.. యువతను డ్రగ్స్‌కు దూరంగా ఉంచేందుకు విస్తృత అవగాహన కార్యక్రమాలు





పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటంతో పాటు డ్రగ్స్ అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రభుత్వ శాఖలన్నీ కలిసికట్టుగా పనిచేయాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు స్పష్టం చేశారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జరిగిన జిల్లా స్థాయి నార్కోటిక్ కోఆర్డినేషన్ సెంటర్ (ఎన్‌సీఓఆర్డీ) సమావేశంలో ఆయన జిల్లాలో అమలవుతున్న నియంత్రణ చర్యలు, భవిష్యత్ కార్యాచరణపై అధికారులతో చర్చించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల యువత జీవితాలు దెబ్బతినడమే కాకుండా కుటుంబాలు, సమాజం కూడా నష్టపోతాయని పేర్కొంటూ, ఎవరూ సరదా కోసం కూడా వాటిని అలవాటు చేసుకోవద్దని హితవు పలికారు. గంజాయి సాగు, డ్రగ్స్ విక్రయం, కొనుగోలు, నిల్వ, రవాణాపై నిరంతర నిఘా కొనసాగించాలని, అక్రమ సాగు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందకుండా నిబంధనల మేరకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. చెక్‌పోస్టుల వద్ద వాహనాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, పోలీసు, ఎక్సైజ్, రెవెన్యూ విభాగాలు సమాచారాన్ని పరస్పరం పంచుకుంటూ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని సూచించారు. జిల్లాలో మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు, ప్రజా ప్రదేశాలు, రవాణా కేంద్రాల వద్ద తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. వన మహోత్సవ కార్యక్రమాల సందర్భంగా కూడా డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలని, విద్యార్థులు, యువతకు నిరంతరం చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనను గమనిస్తూ చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా మార్గనిర్దేశం చేయాలన్నారు. వ్యసనా నికి గురైన వారికి చికిత్స అందించేందుకు రామగుండం ప్రభుత్వ ఆసుప త్రిలో డీఅడిక్షన్ కేంద్రం అందుబాటులో ఉందని, అక్కడ చికిత్స పొందే వారి వ్యక్తిగత వివరాలకు పూర్తి గోప్యత కల్పిస్తామని భరోసా ఇచ్చారు. డ్రగ్స్ అక్రమ విక్రయాలు, రవాణా గురించి తెలిసినవారు వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, సమాచారదాతల వివరాలు రహ స్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని తెలిపారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కుమారస్వామితో పాటు పోలీసు, ఎక్సైజ్, వైద్య ఆరోగ్య, విద్య, వ్యవసాయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా రాజా ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత ఎస్ ఎస్ రాజు జన్మదిన వేడుకలు

ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్



పెద్దపల్లి, ప్రభాతవార్త: తార్నాకలో రాజా ఇన్ఫ్రా డెవలపర్స్ ఫౌండర్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ ఎస్ రాజు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. సన్నిహితులు, ఆప్తులు, మిత్రుల సమక్షంలో జరిగిన ఈ వేడుకలకు సుమారు 250 మంది హాజరై రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ జన్మదిన వేడుకలకు రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. జై భీమ్ టీవీ ఫౌండర్ చైర్మన్ కూడా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. రాజా ఇన్ఫ్రా డెవలపర్స్ స్టాఫ్ సభ్యులు రజిని, స్నేహ, నీరజ, సతీష్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనతో కేక్ కట్ చేయించి వేడుకలను ఘనంగా చేపట్టారు. ఎస్ ఎస్ రాజు ఇండియాలో బెస్ట్ ఐకాన్ అవార్డు అందుకోవడంతో పాటు ప్రస్తుతం 7 దేశాల్లో బెస్ట్ అవార్డులు పొందిన వ్యక్తిగా గుర్తింపు సాధించారని, వందలాది మంది నిరుద్యోగులకు జీవనోపాధి కల్పిస్తూ, పలు సామాజిక, సేవా కార్యక్రమాలు చేపడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారని, ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని కోరుకుంటూ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని వేడుకలకు హాజరైన వారు ఆకాంక్షించారు.

పలు గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



కాల్వశ్రీరాంపూర్ ప్రభాతవార్త మండలంలోని పెద్దంపేట,లక్ష్మిపూర్, పందిల్ల,ఆరెపల్లి,ఇప్పలపల్లి, మల్యాల, తారుపల్లి, మొట్లపెల్లి, చిన్నరాత్ పల్లి, పెద్దరాత్ పల్లి,కిష్టంపేట, మిర్జంపేట గ్రామాల్లో సింగిల్ విండో ఐకేపీ ఆధ్వర్యంలో ఆదివారం వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో, గ్రామ సర్పంచ్ లతో కలిసి.. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, సింగిల్ విండో చైర్మన్ చదువు రాంచంద్ర రెడ్డి లు ప్రారంభించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రస్తుత పరిస్థితుల్లో వడ్లకు ఉన్న డిమాండ్ ను ఆసరా చేసుకొని మధ్య దళారులు రైతులను మోసం చేసే అవకాశాలు ఉన్నాయని, అందువల్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వ వడ్ల కొనుగోలు సెంటర్లలో మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ వెంటనేచెల్లించడం జరుగుతుం దన్నారు. ఇంతకంటే ఎక్కువ రేటు లభిస్తే రైతులు అవకాశాలను వదులుకో వద్దని ఆయన సూచించారు. అయితే వెంటనే నగదు అందజేస్తేనే వడ్లు లోడ్ చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం సర్పంచ్ లు దాసరి సునీత స్వామి,మేకల జనార్దన్ రెడ్డి,మిట్టపల్లి కొమురయ్య, లక్ష్మి అశోక్, జిన్న రాంచంద్ర రెడ్డి,బుషి సదాశివ రెడ్డి,గజనవేన స్వరూప సదయ్య, తులా మనోహర్ రావు,ఓల్లాల శ్రీనివాస్, రావిశెట్టి లత సారయ్య, పురుషోత్తం భాగ్య రవి, పోశాల శైలజ సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గజనవేనసదయ్య, బంగారి రమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

పెద్దపల్లి వార్త





విద్యార్థుల క్షేత్ర పర్యటన

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాత వార్త

మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిధి ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పిల్లలు, ఉపాధ్యాయులు క్షేత పర్యటనలో భాగంగా ఆదివారం రోజున మగ్గం నేత, మట్టి కుండల తయారి వంటి కుటీర పరిశ్రమల కేంద్రాలను సందర్శించారు. అలాగే పాండవుల గుట్ట వద్ద ఉన్న మెగా వాట్ సోలార్ విద్యుత్ ప్లాంట్, మునీశ్వర స్వామి ఆలయం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, కేజీబీవీ, మార్కెట్ యార్డ్, పోలీస్ స్టేషన్, పెదరాత్ పల్లిలోని పోచమ్మ గుడి, సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ఉన్న అతి సుందర ప్రదేశాలను సందర్శించారు.స్థానిక పోలీస్ స్టేషన్ వెళ్ళి, అందులోని వివిధ విభాగాలను పరిశీలించారు. ఏఎస్సై నీలిమ పోలీసుల విధులు, శాంతి భద్రతల పరిరక్షణ వంటి అనేక అంశాలను పిల్లలకు వివరించారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను సందర్శించి, అక్కడ ఆరబోసిన వడ్లు, తాలు తొలగించే మిషన్లను పరిశీలించారు. . పాండవుల గుట్ట పైన ఉన్న జగత్ మునీశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి, అక్కడ కాసేపు ధ్యానం చేశారు. క్షేత్ర ప్రదర్శన ఎన్నడూ మరిచిపోలేని అనుభూతులనుమిగిల్చిందంటూపిల్లలుఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులుఆనందోత్సాహాలతో ఇంటి బాట పట్టారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య,ఉపాధ్యాయినులు శ్రీ వాణి, ప్రవంతి,సరిత, పిల్లలు , పాల్గొన్నారు.

జర్నలిస్టు అనకట్లకు పరామర్శ

పెద్దపల్లి, ప్రభాతవార్త:

జర్నలిస్టు అనకట్ల ప్రసాద్ తండ్రి అనకట్ల గోవిందు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, పెద్దపల్లి ప్రెస్‌క్లబ్ సభ్యులు ఆదివారం పరామర్శించారు. ముందుగా గోవిందు చిత్ర పటానికి పూలమా లలు వేసి నివాళి అర్పించారు. అనంతరం జర్నలిస్టు అనకట్ల ప్రసాద్‌ను, ఆయన కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రెస్‌క్లబ్ తరఫున రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేశ్, డబ్ల్యూజేఐ రాష్ట్ర కార్యదర్శి, ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షుడు బెజ్జంకి నరేష్, టెంజూ జిల్లా ఉపాధ్యక్షుడు కాల్వ రమేష్, సాబీర్ పాషా, కొయ్యడ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.





కత్తెర పురుగు దెబ్బకు

కుదేలవుతున్న వరి రైతులు!

తెగుళ్లతో సగానికి పడిపోతున్న దిగుబడి..

ధరల పతనం, కొనుగోలు కేంద్రాల జాప్యంతో అన్నదాతల ఆందోళన

సారంగాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో తీవ్ర ప్రభావం..

పెట్టుబడులు పెరిగినా చేతికి అందని గిట్టుబాటు


సారంగాపూర్ ప్రభాత వార్త వానాకాలంలో వరి పంట సాగు చేసిన అన్నదాతలకు కాలం కలిసిరావడం లేదు. వర్షాభావ పరిస్థితులతో సాగునీరు అందక పంటలు ఎండిపోగా, చేతికొచ్చే దశలో తెగుళ్ల రైతుల ఆశలపై నీళ్ల చల్లుతున్నాయి. ముఖ్యంగా మొగి పురుగు, కత్తెర పురుగు దాడులతో వరి పంట తీవ్రంగా దెబ్బతింటుండటంతో దిగుబడులు తగ్గి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. మరోవైపు ధాన్యం ధరలు రోజురోజుకూ తగ్గుతుండటం, ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభం కాకపోవడంతో పంటను అమ్ముకునేందుకు అన్నదాతలు అష్టకష్టాలు పడుతున్నారు.

తెగుళ్ల దాడితో దిగుబడిపై తీవ్ర ప్రభావం

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో వరి పంటకు తెగుళ్ల బెడద పెరిగింది. మొగి పురుగు ప్రభావంతో వరి కంకులు తెల్లబడుతుండగా, పంట కోతకు వచ్చే సమయంలో కత్తెర పురుగు దాడి చేసి కంకులను కత్తిరిస్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే నాలుగైదు సార్లు క్రిమిసంహారక మందులు పిచికారీ చేసినా తెగుళ్ల తీవ్రత తగ్గడం లేదని రైతులు వాపోతున్నారు. మందుల కొనుగోలు, పిచికారీ ఖర్చులు పెరిగినా పంటను కాపాడుకోలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కత్తెర పురుగు దాడితో దిగుబడి సగానికి పడిపోయే ప్రమాదం ఉందని రైతులు చెబుతున్నారు. ఎకరాకు 20 క్వింటాళ్ల దిగుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తమవుతోంది. పంట సాగు మొదలుకొని తెగుళ్ల నివారణ వరకు పెట్టుబడులు పెరుగుతున్నా, చివరకు ఆశించిన దిగుబడి చేతికి రాకపోవడంతో అప్పులు ఎలా తీర్చాలో తెలియక రైతులు సతమతమవుతున్నారు.కత్తెర పురుగు ప్రభావం ఎంత తీవ్రంగా ఉందో రైతుల అనుభవాలే వెల్లడిస్తున్నాయి. ఒక ఎకరం లో సన్నరకం వరి సాగు చేస్తే సాధారణంగా సుమారు 30 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా, కత్తెర పురుగు దాడితో కేవలం 15 క్వింటాళ్లే వచ్చినట్లు తెలిపారు. రెండు రోజుల్లోనే పంట తీవ్రంగా దెబ్బతిన్నదని, చాలా నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెగుళ్ల నివారణకు 15 రోజుల ముందే మందు పిచికారీ చేసినా ఫలితం లేకపోయిందని పేర్కొన్నారు.

ధరలు తగ్గుతున్నాయి.. కొనుగోలు కేంద్రాలేవి?:

ఒకవైపు పంట దిగుబడి తగ్గి నష్టాలు వస్తుండగా, మరోవైపు ధాన్యం విక్రయాల సమయంలోనూ రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.



ప్రభుత్వం సన్న రకం సాగు చేయాలి ఆంక్షలు పెట్టడం తో బోనస్ 500 వస్తుంది అని రైతులు సన్న రకం సాగు చేశారు ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకునే పరిస్థితి వచ్చింది అలాగే కేఎన్ఎం 1638 రకం వరి సాగు చేసిన రైతులకు ఎకరాకు ఆశించిన దిగుబడి రాకపోవడంతో నష్టాలు పెరుగుతున్నాయి. జైశ్రీరామ్ రకం ధాన్యానికి మార్కెట్లో ధర ఎక్కువగా ఉన్నప్పటికీ, ఆ రకం దిగుబడి తక్కువగా వస్తుండటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.రోజురోజుకూ ధాన్యం ధరలు తగ్గుతుండగా, వరి కొనుగోలు కేంద్రాలు ఇంకా ప్రారంభం కాకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు ధాన్యం అమ్ముకుంటే మరింత నష్టం వస్తుందని, కొనుగోలు కేంద్రాల కోసం వేచి ఉంటే ధాన్యం నిల్వ, రవాణా వంటి సమస్యలు ఎదురవుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి:

కత్తెర పురుగు, మొగి పురుగు వంటి తెగుళ్లతో దెబ్బతిన్న పంటలను వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు తగిన సూచనలు ఇవ్వాలని అన్నదాతలు కోరుతున్నారు. తెగుళ్ల నివారణకు సరైన మందులు, వాటి వినియోగ విధానంపై అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే సారంగాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి, ప్రభుత్వ మద్దతు ధరకు అనుగుణంగా కొనుగోళ్లు చేపట్టాలని కోరుతున్నారు.పంట దిగుబడి తగ్గి, పెట్టుబడులు పెరిగి, అమ్మకాల సమయంలోనూ నష్టాలు ఎదుర్కొంటున్న రైతులకు ప్రభుత్వం అండగా నిలవాలని అన్నదాతలు విజ్ఞప్తి చేస్తున్నారు. పంటను కాపాడుకునేందుకు చేసిన ప్రయత్నాలు విఫలమవుతుండగా, కనీసం పండించిన ధాన్యానికైనా గిట్టుబాటు ధర కల్పించి తమను ఆదుకోవాలని కోరుతున్నారు.కత్తెర పురుగు కంకులను కత్తిరిస్తుంటే.. ధరల పతనం రైతుల ఆశలను కుంగదీస్తోంది. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం స్పందించి అన్నదాతల కష్టాలను తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులు వాపోతున్నారు దీనిపై మండల వ్యవసాయ అధికారి వివరణ కోరగా ఈ విధంగా సమాధానం ఇచ్చారు

రైతులు అప్రమత్తంగా ఉండాలి:



సారంగాపూర్ మండలంలో ప్రస్తుతం అక్కడక్కడ కోత దశలో ఉన్న వరి పంటలో రెల్లు రాల్చు పురుగు ఆశించడం గమనించడం జరుగుతోందని మండల వ్యవసాయ అధికారి ప్రదీప్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా కే ఎన్ ఎం 1638 రకం వరి పంటలో ఈ పురుగు ఉధృతి కనిపిస్తున్నట్లు పేర్కొన్నారు.

మండల వ్యవసాయ అధికారి ప్రదీప్ రెడ్డి

బైక్‌పై వెళ్తున్న మహిళ మెడలో పుస్తెలతాడు అపహరణ!

తిమ్మాపూర్ స్టేజీ సమీపంలో ఘటన.. అర తులం బంగారం ఎత్తుకెళ్లిన దుండగులు

తిమ్మాపూర్, ప్రభాత వార్త, నవంబర్ 1: భర్తతో కలిసి బైక్‌పై ఇంటికి వెళ్తున్న మహిళ మెడలోని పుస్తెలతాడును దుండగులు లాక్కెళ్లిన ఘటన ఆదివారం సాయంత్రం తిమ్మాపూర్ మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని రామకృష్ణకాలనీకి చెందిన చుంచు లక్ష్మి తన భర్త శ్రీనివాస్‌తో కలిసి ఎల్ఎండీ కాలనీలోని శ్రీ చైతన్య డిఫెన్స్ అకాడమీలో ఉన్న తమ కుమారుడిని పరామర్శించి, తిరిగి రామకృష్ణకాలనీలోని ఉపజ్ఞ హోమ్స్‌లో ఉన్న తమ ఇంటికి బైక్‌పై బయలుదేరారు.ఈ క్రమంలో తిమ్మాపూర్ స్టేజీ సమీపంలోని మిర్చి యార్డు ముందు వెనుక నుంచి బైక్‌పై వచ్చిన దుండగులు, బైక్‌పై వెళ్తున్న లక్ష్మి మెడలోని పుస్తెలతాడును ఒక్కసారిగా లాక్కెళ్లారు. దీంతో బాధితురాలు ఆందోళనకు గురై కేకలు వేయడంతో దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు.ఈ ఘటనలో సుమారు అర తులం బంగారు పుస్తెలతాడు అపహరణకు గురైనట్లు బాధితురాలు లక్ష్మి తెలిపారు. సమాచారం అందుకున్న ఎస్ఐ అరుణ్ సంఘటనా స్థలానికి చేరుకుని బాధితురాలి నుంచి వివరాలు సేకరించారు.మహిళల భద్రతపై ఆందోళనజన సంచారం ఉండే ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం స్థానికంగా ఆందోళన కలిగిస్తోంది. పోలీసులు ఘటనపై సమగ్ర విచారణ జరిపి, నిందితులను గుర్తించి పట్టుకోవాలని స్థానికులు కోరుతున్నారు.







సర్ పై అవగాహన బి జె పి మేధావుల సదస్సు

చొప్పదండి,ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ చొప్పదండి నియోజకవర్గస్థాయి మేధావుల సమావేశం చొప్పదండి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక లయన్స్ క్లబ్‌లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని మేధావులు, విద్యావంతులు, వివిధ రంగాల ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ విలువైన అభిప్రాయాలను, ఆలోచనలను పంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు కన్నెబోయిన ఓదెలు మాట్లాడుతూ ప్రజాస్వామయంలో ఓటు తీసివేసే హక్కు ఎవరికీ లేదని ఈ దేశ పౌరులందరికి ఓటును కలిగి ఉండడం దేశ పౌరులుగా మనందరి భాద్యత అని అన్నారు. బీజేపీపై కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు గమనిస్తున్నారని, బీజేపీ పార్టీపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు, ప్రచారాల విషయంలో వాస్తవాలను ప్రజల ముందుంచాల్సిన అవసరం ఉందని, రాజకీయంగా విమర్శలు చేయడం సహజమే కానీ, ఆధారాలు లేకుండా తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. బీజేపీపై చేసే ప్రతి ఆరోపణకు ఆధారాలతో సమాధానం చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నామని, ప్రజలు కూడా ప్రచారాలను కాకుండా వాస్తవాలను పరిశీలించాలని కోరారు. సమాజ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభ్యున్నతి కోసం మేధావులందరూ ఐక్యంగా ముందుకు సాగాలని ఈ సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బోడిగే శోభ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, చొప్పదండి రూరల్ మండల అధ్యక్షులు మొగిలి మహేష్ , బోయినపల్లి మండలఎడపల్లి పరుశరామ్ అధ్యక్షుడు మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మేధావులు తదితరులు పాల్గొన్నారు.

ట్రెజరీ శాఖలో విశిష్ట సేవలందించిన మన్నెపల్లి

వెంకటేశ్వరరావు మృతి తీరని లోటు

మన్నెపల్లి తెలంగాణ ఉద్యమాల్లో క్రియాశీలక పాత్ర

టీజీఈ జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు


ఖమ్మం నవంబర్ 1, ప్రభాత వార్త : ట్రెజరీ శాఖలో సుమారు 36 సంవత్సరాల పాటు సుదీర్ఘమైన, విశిష్టమైన సేవలందించి, సబ్ ట్రెజరీ ఆఫీసర్‌గా పదవీ విరమణ పొందిన మన్నెపల్లి వెంకటేశ్వరరావు గుండెపోటుతో అకాల మరణం చెందడం అత్యంత బాధాకరమని టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు, టీజీఈ జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా వారి పార్థివ దేహానికి ఏలూరి శ్రీనివాసరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీజీఓ జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు, కార్యదర్శి మోదుగు వేలాద్రి కార్యవర్గ సభ్యులు, టీవన్జీవో అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాసరావు, మల్లెల రవీంద్ర ప్రసాద్ గంగవరపు నరేంద్ర తాళ్లూరు శ్రీకాంత్ పెద్దినేని రాధాకృష్ణ శ్రీనివాసరావు ట్రెజరీ శాఖ నుండి వి సత్యనారాయణ దుర్గా ప్రసాద్ ఎన్ వి కృష్ణారావు ఎస్కే ఖాజామియా విఠల్ రెడ్డి ఎమ్ వెంకటేశ్వర్ ఉమామహేశ్వరరావు బానోత్ దస్రు ప్రసన్నకుమార్ శ్రీనివాసరావు వెంకటేశ్వర్లు మన్నెపల్లి వెంకటేశ్వర రావు గారి భౌతికకాయానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



గణపతి సచ్చిదానంద స్వామీజీకి వేములవాడ బ్రాహ్మణ సంఘం ప్రతినిధుల పాదపూజ

.వేములవాడ ప్రభాతవార్త:

రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవతో మంథని నియోజకవర్గంలోని ధన్వాదలో నిర్వహించిన పరమపూజ్య శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ కార్యక్రమానికి వేములవాడ బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు హాజరయ్యారు. మంత్రి ప్రత్యేక ఆహ్వానం మేరకు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు స్వామీజీకి పాదపూజ నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు.అనంతరం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ ఐఏఎస్‌లను ఘనంగా సత్కరించారు. దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు ఐఏఎస్‌కు శ్రీ రాజరాజేశ్వర స్వామివారి కండువా, ప్రసాదాలను అందజేశారు. వారి చేతుల మీదుగా జిల్లా కలెక్టర్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులకు రాజన్న స్వామివారి కండువాలు,



ప్రసాదాలను అందించారు.మంత్రి శ్రీధర్‌బాబు, ఆయన సతీమణిని శాలువాతో సత్కరించి శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో ప్రతాప టిప్పు,మామిడిపల్లి వెంకటేశం, పురాణం రాము, సుధీర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు చోరీని అడ్డుకోవాలి: ఆది శ్రీనివాస్.

.వేములవాడ ప్రభాతవార్త:



చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని, ఓట్ బచావో-దేశ బచావో నినాదంతో ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించిన నిరసనలో వేములవాడ నియోజకవర్గం నుంచి రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా నుంచి పేర్ల తొలగింపు, ఎస్ఐఆర్ ప్రక్రియ పేరుతో జరుగుతున్న అక్రమాలను సహించేది లేదన్నారు. ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడాలని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటం కొనసాగుతుందని తెలిపారు.ఓట్ చోరీ అంశంపై బీఆర్ఎస్ మౌనం వహించడంపై ఆయన ప్రశ్నలు సంధించారు. బీజేపీతో బీఆర్ఎస్‌కు సంబంధం లేకపోతే ఢిల్లీలో జరుగుతున్న నిరసనకు ఎందుకు మద్దతు ఇవ్వడం లేదని ప్రశ్నిస్తూ, దీనిపై బీఆర్ఎస్ నాయకత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు

హనుమాజీపేట విద్యార్థినికి రాష్ట్రస్థాయి ఘనత

తతతపస్వి ప్రతిభకు గుర్తింపు.. పాఠశాలకు గర్వకారణం

వేములవాడ రూరల్ ప్రభాత వార్త

వేములవాడ మండల పరిధిలోని పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ హనుమాజీపేట పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని బుర్ర తపస్వి రాష్ట్రస్థాయి మాక్ పార్లమెంట్‌లో టాప్4 ర్యాంక్ సాధించి ప్రతిభ చాటింది. తన వాక్చాతుర్యం, విషయ పరిజ్ఞానం, సభా నిర్వహణలో నైపుణ్యంతో రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొంది పాఠశాలకు, గ్రామానికి గర్వకారణంగా నిలిచింది.తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎస్‌సీఈఆర్‌టీ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రాష్ట్రస్థాయి కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి మొత్తం 66 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారితో పోటీపడుతూ తపస్వి తన ప్రతిభను నిరూపించుకుని టాప్4 ర్యాంక్ సాధించడం విశేషం.విద్యార్థుల్లో పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపొందించడం, చట్టాల రూపకల్పన, ఆమోదం, అమలు తీరు, ప్రజాప్రతినిధుల బాధ్యతలు, శాసనసభా వ్యవహారాల నిర్వహణపై ప్రాయోగిక పరిజ్ఞానాన్ని అందించడం ఈ మాక్ పార్లమెంట్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, చర్చా నైపుణ్యాలు, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక బాధ్యతలపై



అవగాహన కల్పించారు.తపస్వి సాధించిన రాష్ట్రస్థాయి విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్ శ్రీకాంత్ రావు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు పద్మ, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. గ్రామ సర్పంచ్ జంక మధు, గ్రామ ప్రముఖులు, విద్యాభిమానులు తపస్వినిని ప్రత్యేకంగా అభినందించి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు.గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తూ రాష్ట్రస్థాయి వేదికపై తన ప్రతిభను చాటడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో ఉపాధ్యాయుల ప్రోత్సాహం, పాఠశాలలో కల్పిస్తున్న అవకాశాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.రాష్ట్రస్థాయిలో టాప్4 ర్యాంక్ సాధించిన బుర్ర తపస్వి విజయం హనుమాజీపేట పాఠశాలకు, గ్రామానికి, రాజన్న సిరిసిల్ల జిల్లాకు గర్వకారణంగా నిలిచింది.

పర్యావరణాన్ని కాపాడుకుందాం!

ప్లాస్టిక్ కవర్లు నిషేధిద్దాం

.ప్రభాత వార్త కోనరావుపేట



ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని బావుసాయిపేట ఉపసర్పంచ్ నవీన్ పిలుపునిచ్చారు. చికెన్ సెంటర్లకు వెళ్లేటప్పుడు ప్లాస్టిక్ కవర్లు వినియోగించకుండా, ఇంటి నుంచే స్టీల్ లేదా ఫుడ్‌గ్రేడ్ టిఫిన్ బాక్సులను తీసుకెళ్లి వాటిలోనే చికెన్ తెచ్చుకోవాలని సూచించారు.ప్లాస్టిక్ కవర్ల విచ్చలవిడి వినియోగం పర్యావరణానికి తీవ్ర హాని కలిగించడంతోపాటు, వ్యర్థాల సమస్యను పెంచుతోందని పేర్కొన్నారు.ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తుచేశారు.ప్రతి ఒక్కరూ తమ రోజువారీ జీవితంలో చిన్నచిన్న మార్పులు చేసుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషించవచ్చని తెలిపారు.మార్పు కోసం ఎదురు చూడకుండా మన ఇంటి నుంచే మార్పును ప్రారంభించాలని, ప్లాస్టిక్ కవర్లకు బదులుగా పునర్వినియోగించుకోగల స్టీల్ బాక్సులను ఉపయోగించేలవాటును పెంపొందించుకోవాలనికోరారు. పర్యావరణాన్ని కాపాడుతూ ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని బావుసాయిపేట ఉపసర్పంచ్ నవీన్ విజ్ఞప్తి చేశారు.

అక్రమ ఇసుక రవాణా.. ట్రాక్టర్ సీజ్, ఇద్దరిపై కేసు నమోదు



.ప్రభాత వార్త కోనరావుపేట

కోనరావుపేట మండలం కనగర్తి గ్రామ శివారులో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను కోనరావుపేట పోలీసులు సీజ్ చేశారు. ఈ ఘటనలో ట్రాక్టర్ డ్రైవర్, యజమానిపై కేసు నమోదు చేశారు.నవంబర్ 1వ తేదీ రాత్రి కనగర్తి గ్రామ శివారులో ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక రవాణాజరుగుతున్నట్లు పోలీసులకు ముందస్తు సమాచారం అందింది.దీంతో పోలీసులు అక్కడ తనిఖీలు నిర్వహించి, అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నారు.ఈసందర్భంగా మల్కాపేట గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ బుట్టం మహేష్, కనగర్తి గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమాని పుట్ట చంద్రశేఖర్‌ను పోలీసులు పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం ట్రాక్టర్‌ను సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు కోనరావుపేట ఎస్సై బి. రామ్మోహన్ తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు.అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలుప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై బి. రామ్మోహన్ హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షి ంచబోమని స్పష్టం చేశారు.

దుండ్ర పల్లిలో రెడ్డి సంఘం నాయకులకు ఘన సన్మానం

బోయిన్ పల్లి ప్రభాతవార్తదుండ్రపల్లి గ్రామం నుంచి, బోయిన్పల్లి మండల రెడ్డి సంఘంలో ఏకగ్రీవంగా ఎన్నికైన ఉపాధ్యక్షులు మచ్చశేఖర్ రెడ్డి సెక్రటరీ గోలి శ్రీనివాసరెడ్డి కార్యవర్గ సభ్యులు గోగులు అనంతరెడ్డి గోలి సందీప్ రెడ్డిలను దుండ్రపల్లి గ్రామ సర్పంచ్ జంగం అంజయ్య శాలువాలతో సన్మానించారు .ఈ కార్యక్రమంలో గ్రామరెడ్డి సంఘం అధ్యక్షులు గోగురి రాజిరెడ్డి ఉప సర్పంచ్ గంగారెడ్డి మధుకర్ రెడ్డి పి వెంకటరాజిరెడ్డి ముచ్చ హనుమంత రెడ్డి ముని రెడ్డి శ్రీనివాస్ రెడ్డి నరహరి అనిల్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త

భీమేశ్వర స్వామి సేవలో నటి గీతా సింగ్

వేములవాడ ప్రభాతవార్త:



ప్రముఖ సినీ నటి, 'కితకితలు' ఫేమ్ గీతా సింగ్ వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, అర్చకులు వేదాశీర్వచనం అందించారు. అనంతరం దేవస్థానం ఈవో రమాదేవిని మర్యాదపూర్వకంగా కలిశారు.

బి ఆర్ ఎస్ నాయకుల సైకిల్ యాత్ర కు స్వాగతం పలికిన నేతలు



బోయిన్ పల్లి ప్రభాత వార్త

కేసీఆర్ గెలుపే ధ్యేయంగా బొడ్డు రవీందర్ చేపట్టిన సైకిల్ యాత్రకు బోయినపల్లి లో ఘన స్వాగతం బి ఆర్ ఎస్ నాయకులు పలికారు.కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలనే లక్ష ్యంతో మేడిగడ్డ నుంచి కొండపోచమ్మ వరకు బొడ్డు రవీందర్ ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్ యాత్రకు బోయినపల్లి మండల కేంద్రంలో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, జంపుక ఆనంద్, మెడుదుల మల్లేశం, ముద్దం రవి, ఆనంద్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిందం రమేష్, కవ్వంపెల్లి రాములు, పాపారావు, కమల్ గౌడ్, కన్నం సాగర్, శ్రేయాస్ బొజ్జ ప్రభాకర్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

దేశాయి పల్లి లో ప్రమాద కరంగా మారిన రహదారి

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి నుండి కొదురుపాక వెళ్ళు దారిలో దేశాయి పల్లి బ్రిడ్జి వద్ద రహదారి అధ్వానంగా తయారైంది. పూర్తి స్థాయిలో బ్రిడ్జి వద్ద గుంతల మయం కావడం తో డి సి ఎం వ్యాన్ ప్రమాద కర స్థాయిలో ఒక మట్టి లోనే దిగబడి పోయింది. దీనిని చూసిన ప్రయాణికులు అయోమయం కు గురయ్యారు. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధుల నిరక్ష ్యం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని తక్షణమే రహదారి బాగుకు ప్రభుత్వం ప్రయత్నం చేయాలని కోరుతున్నారు.

ప్రమాదకరంగా మారుతున్న మూల మలుపులు

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లోని వెంకట్రావు పల్లి ప్రధాన రహదారి పై మూల మలుపులు ప్రమాదకరంగా మారుతున్నాయి. మలుపుల వద్ద ఆర్ అండ్ బి అధికారులు ఎటువంటి సూచికలు ఏర్పాటు చేయకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురి అవుతూ ప్రయాణికుల కు తరచూ ప్రమాదాలు ఏర్పడుతున్నాయని పలువురు గ్రామస్తులు తెలిపారు. మూలమలుపుల వద్ద సూచికలను ఏర్పాటు చేయాలని కోరారు.

ఎన్ ఎం ఎం ఎస్ పరీక్షను రాసిన దరియాపూర్ విద్యార్థులు

ముత్తారం, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ ఎం ఎం ఎస్) అర్హత పరీక్షకు ముత్తారం మండలం దరియాపూర్‌లోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు 31 మంది హాజరై పరీక్ష రాశారని ప్రధానోపాధ్యాయులు డాక్టర్ కేసరి సంతోష్ కుమార్ తెలిపారు. మోడల్ స్కూల్‌కు చెందిన 16 మంది బాలురు, 15 మంది బాలికలు హాజరయ్యారని పేర్కొన్నారు. పరీక్ష ఎలా జరిగిందని, ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయని విద్యార్థులను అడిగి తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. అందరూ ఎంపిక అవుతారనే ఆశాభావం వ్యక్తం చేస్తూ, పరీక్షలో ఎదురైన అనుభవాలు, అనుకోకుండా జరిగిన పొరపాట్లను వచ్చే విద్యా సంవత్సరంలో పరీక్ష రాయబోయే విద్యార్థులతో పంచుకుని వారికి తగిన సూచనలు చేయాలన్నారు. ఎంపిక కాకపోయినా నిరుత్సాహపడకుండా, మరో మంచి అవకాశం కోసం ఆత్మవిశ్వాసంతో



ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షకు అవసరమైన పుస్తకాలను అందించిన దాతలకు, శిక్షణ ఇచ్చిన బోధకులకు, ప్రత్యేక తరగతులు నిర్వహించి సులభమైన పద్ధతుల్లో గుర్తుంచుకునే మెలకువలు, విలువైన సూచనలు అందించిన ముత్తారం మండల విద్యాధికారి నలుమాస హరి ప్రసాద్‌కు, శిక్షణ తరగతులకు సహకరించిన ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క హిందువు పైన ఉంది

రామాయణ గాధ ప్రతి వ్యక్తికి అనువదించుకోవాలి
భక్తిపారవశంతో నిండిపోయిన మంథని
గణపతి సచ్చిదానంద స్వామీజీకి ఘన స్వాగతం
మంథని ప్రభాతవార్త:

సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క హిందువు పైన ఉందని రామాయణ గాధ ప్రతి వ్యక్తి అనుమతించుకోవాలని మైసూర్ దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ అన్నారు. ఆదివారం రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం మేరకు మంథని కి వచ్చిన స్వామీజీ స్థానిక శివ కిరణ్ గార్డెన్స్ లో భక్తులకు ప్రవచనాలు వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయణ కథ ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని దానిని ప్రతి వ్యక్తి తమ జీవితానికి అనువదించుకోవాలని. అదేవిధంగా ప్రతి ఒక్కరిలో దైవచింతన ఉండాలని నిత్యం హనుమాన్ చాలీసా పారాయణం చేయాలని ఆయన అన్నారు. భగవంతుడు అన్ని చోట్ల ఉంటాడని తెలుపడానికి భక్త ప్రహ్లాద చరిత్ర మన ముందు ఉందన్నారు. హిందూ దేవాలయాలను హిందూ వ్యతిరేక మతస్తులు కూల్చివేశారని కూల్చి వేయడంతో హిందూ ధర్మం సనాతన ధర్మం నశించలేదని ఇంకా ఎక్కువ దేశ విదేశాల్లో సైతం సనాతన ధర్మంపై ప్రతి ఒక్కరు ఆసక్తి చూస్తున్నారన్నారు. ఇతర దేశస్తులు సైతం హిందూ ధర్మాన్ని పాటిస్తున్నారని అందుచేత ప్రతి ఒక్క హిందువు రామాయణ, మహాభారత హనుమాన్ చరిత్ర తెలుసుకోవాలని అన్నారు. శ్రీధర్ బాబు మాట్లాడుతూ మంథని దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి రావటం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు. తమ కుటుంబం ప్రతి సంవత్సరం ఒకసారి మైసూరు దత్త పీఠానికి వెళ్లి స్వామి వారిని దర్శించుకుంటామని అందుచేత



స్వామి వారిని మంథని ప్రాంతానికి తీసుకురావాలని సంకల్పంతో తాము కోరిన వెంటనే ఈ ప్రాంతానికి వచ్చి ప్రజలకు ఆశీర్వచనాలు అందించిన స్వామివారికి ఈ ప్రాంత ప్రజల పక్షాన పాదాభివందనాలు చేస్తున్నట్లు తెలిపారు. గణపతి సచ్చిదానంద స్వామీజీ కి ఘన స్వాగతం మైసూరు దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ మంథని పట్టణానికి విచ్చేసిన సందర్భంగా ఆయనకు పట్టణ ప్రజలు ఘన స్వాగతం పలికారు. స్థానిక పాత పెట్రోల్ బంక్ చౌరస్తా నుండి దత్తాత్రేయ దేవాలయం వరకు అక్కడి నుండి పట్టణంలోని తమ్మ చెరువు కట్ట, గాంధీ చౌక్, లక్ష్మీ నారాయణ స్వామి వీధి, రావుల చెరువు కట్ట ప్రజలు కాషాయ రంగులతో తోరణాలు కట్టి స్వాగతం పలికారు. శివ కిరణ్ గార్డెన్స్ లో స్వామివారికి వేద పండితులు పూర్ణకుంభం తో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు, ప్రభుత్వ విప్ పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, రామగుండం మేయర్ మహంకాళి స్వామి తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సీతమ్మ లొద్ది ట్రెక్కింగ్ కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్ క్లబ్ సభ్యులు

ఇంతటి చారిత్రక ప్రకృతి సంపద ఉండడం ప్రతి ఒక్కరికి గర్వకారణం క్లబ్ అధ్యక్షురాలు డా.శరణ్య యాదవ్
రామగిరి ప్రభాతవార్త

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ హర్ష పర్యవేక్షణలో సబ్బితం గ్రామ పంచాయతీ పరిధిలోని చారిత్రక ప్రాధాన్యత కలిగిన సీతమ్మ లొద్ది వద్ద యువశక్తి పెద్దపల్లి లెంకల మహిపాల్ రెడ్డి మరియు పెద్దపల్లి జిల్లా అడ్మినిస్ట్రేషన్,మార్కెటింగ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ట్రెక్కింగ్ ముఖ్య అధితులు జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దాదాపు 300 మంది పాల్గొని ప్రకృతి అందాల నడుమ కొండలు, గుహలు, అటవీ ప్రాంతాలను సందర్శిస్తూ ట్రెక్కింగ్‌ను ఆనందంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా సీతమ్మ లొద్ది ప్రకృతి సౌందర్యంతో పాటు దాని అపారమైన చారిత్రక, పురావస్తు విశిష్టతను రాక్ ఆర్ట్ స్పెషలిస్ట్ డా.బి. ఎమ్ రెడ్డి ,ఫోటో జర్నలిస్ట్ రవీందర్ రెడ్డి,డిస్కవరీ మాన్ రత్నాకర్ రెడ్డి వివరించడం వల్ల తెలుసుకునే అవకాశం లభించింది.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు లయన్ డా. శరణ్య మారుతి యాదవ్ మాట్లాడుతూ సీతమ్మ లొద్ది తెలంగాణ చరిత్రలో ప్రత్యేక స్థానం కలిగిన అద్భుతమైన వారసత్వ సంపద. సుమారు 1,000 అడుగుల పొడవు, 50 అడుగుల ఎత్తు కలిగిన ఈ భారీ రాతి



గుహలో వేల సంవత్సరాల నాటి మానవ నాగరికత ఆనవాళ్లు, పురాతన రాతి చిత్రాలు, జంతువుల చిత్రాలు, అరచేతి ముద్రలు దర్శనమిస్తాయి. మధ్య శిలాయుగం నాటి చిత్రాలతో పాటు శాతవాహనుల కాలానికి చెందిన బ్రాహ్మీ లిపి శాసనాలు ఈ ప్రాంత చారిత్రక ప్రాధాన్యతను తెలియజేస్తున్నాయి. ముఖ్యంగా శాతవాహన రాజకుమారుడు కుమార హకుసిరి పేరు ఉన్న శాసనం ఈ ప్రాంతానికి మరింత ప్రత్యేకతను తీసుకొచ్చింది.మన పెద్దపల్లి జిల్లాలో ఇంతటి అపురూపమైన చారిత్రక, ప్రకృతి సంపద ఉండటం ప్రతి ఒక్కరికీ గర్వకారమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా యువతలో చరిత్ర, సంస్కృతి, ప్రకృతి పరిరక్షణపై అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. ఇంతటి అద్భుతమైన ట్రెక్కింగ్ కార్యక్రమాన్ని నిర్వహించిన వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సామాజిక, పర్యావరణ, చారిత్రక అవగాహన కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ సభ్యులు చురుకుగా పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా చైర్‌పర్సన్ మేకల మారుతి యాదవ్, క్లబ్ చైర్మన్ మర్రి శరణ్య, ఐతం అజయ్, అఖిల, అత్తే మల్లికార్జున్, నరేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యం తగదు

మాజీ ఎంపీపీ, లక్కారం సర్పంచ్ అత్తే చంద్రమోళి
గ్రామానికో ధరతో రైతులను మోసం చేస్తున్న దళారులు
ముత్తారం, ప్రభాతవార్త:

రైతులకు న్యాయం జరగాలంటే ప్రభుత్వం ఆలస్యం చేయకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీపీ, లక్కారం సర్పంచ్ అత్తే చంద్రమోళి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఖరీఫ్ పంట కాలంలో విద్యుత్ కోతల ప్రభావంతో రైతులు పండించిన వరి పంటకు తక్కువ లదిగుబడి వచ్చిందని, దీనికి తోడు దళారులు తమకు అనుకూలంగా ధరలు నిర్ణయించి రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ నష్టాలకు గురిచేస్తున్నారని అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఒకే రకమైన ధాన్యానికి వేర్వేరు ధరలు చెల్లిస్తూ రైతులను అయోమయానికి గురిచేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు తెరిచి, ప్రకటించిన మద్దతు ధరను అమలు చేయడంతో పాటు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కొనుగోలు వ్యవస్థ అందుబాటులోకి వస్తే దళారుల ఇష్టారాజ్యానికి అడ్డుకట్ట పడటంతో పాటు రైతులకు పంటకు తగిన ధర దక్కుతుందన్నారు.



ఢిల్లీలో ఓటు చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ గళం.

నిరసనలో పాల్గొన్న ముత్తారం కాంగ్రెస్ నేతలు
ముత్తారం, ప్రభాతవార్త



ఓటు చోరీకి వ్యతిరేకంగా ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన భారీ నిరసనకు దిగింది. ఈ నిరసన కార్యక్రమంలో ముత్తారం మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముత్తారం మండలం నుంచి బయలుదేరి వెళ్లిన నాయకులు పార్టీ శ్రేణులతో కలిసి నిరసనలో భాగస్వాములయ్యారు. నిరసనలో పాల్గొన్న వారిలో ముత్తారం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బియ్యని శివకుమార్, దరియాపూర్ సర్పంచ్ రాపల్లి రాజయ్య, ఓడేడు, ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి చంద్రమోళి, కోల విజయ్, కాంగ్రెస్ నాయకుడు తోడేటి శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త:



మంథని పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న దుబాసి రమేష్ మామ భూపాలపల్లికి చెందిన భోగం రాయలింగు ఇటీవల మరణించారు. ఆదివారం కాంగ్రెస్ మంథని నియోజక వర్గ సీనియర్ నాయకుడు పూదరి సర్వేష్ వారి ఇంటికి వెళ్లి దుబాసి రమేష్‌ను, రాయలింగు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా రాయలింగు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దామకుంటకు చెందిన వెంకట్రాజం గౌడ్, మంథని కాంగ్రెస్ నాయకులు కన్నూరి రవి, పోగుల శంకరయ్య, కొయ్యల రాజమల్లు, తిప్పని ప్రసాద్ తదితరులున్నారు.

ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్న ముత్తారం కాంగ్రెస్ నాయకులు

ముత్తారం, ప్రభాతవార్త:



ధన్వాడలో ఆదివారం ఆధ్యాత్మిక కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామి వారు వచ్చారు. స్వామివారికి రాష్ట్ర ఐటీ, భారీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల మాజీ జడ్పీటీసీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం తో పాటు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారితో మంత్రి శ్రీధర్ బాబు సరదాగా, ఆత్మీయంగా ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్‌తో పాటు వివిధ జిల్లాలకు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.


కరీంనగర్‌లో గాలికొదిలేసిన నిబంధనలు

కల్తీ, ఆహార భద్రతలో లోపాలు: బార్ అండ్ రెస్టారెంట్లపై పర్యవేక్షణ ఏది?

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :

కరీంనగర్ నగరంలో బార్ అండ్ రెస్టారెంట్ల నిర్వాహకులు నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు ప్రభుత్వం నిర్దేశించిన వేళలు, భద్రతా ప్రమాణాలు, ఆహార నాణ్యతా నిబంధనలను పక్కనబెట్టి వ్యాపారమే పరమావధిగా వ్యవహరిస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత ఎక్సైజ్ శాఖ, టాస్క్‌ఫోర్స్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నడిరోడ్డుపై నిబంధనల ఉల్లంఘన:కరీంనగర్ పట్టణంలోని ప్రధాన కూడళ్లు, నివాస ప్రాంతాల సమీపంలో ఉన్న బార్లలో అర్ధరాత్రి దాటినావిక్రయాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.సమయపాలన కరువు: నిర్ణీత సమయం దాటిన తర్వాత కూడా వెనక తలుపుల ద్వారా మద్యం విక్రయించడం, రాత్రి వైన్స్, బార్ల బయట తాగుబోతుల హడావుడితో స్థానికులు, ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కల్తీ, ఆహార భద్రతలో లోపాలు: బార్ అండ్ రెస్టారెంట్లలో సరఫరా చేసే సైడ్ డిష్‌లు, నాన్‌వెజ్ వంటకాల తయారీలో కనీస పరిశుభ్రత పాటించడం లేదని ఇటీవల ఆహార భద్రత (ఫుడ్ సేఫ్టీ) తనిఖీల్లో వెల్లడవుతున్నా పద్ధతి మారడం లేదు. కాలం చెల్లిన నూనెలు, రసాయన రంగులను విచ్చలవిడిగా ఉపయోగిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.అదనపు ధరలు (ఓవర్ చార్జింగ్): ప్రభుత్వం నిర్ణయించిన ఎంఆర్‌పీ కంటే బార్లలో బాటిల్‌పై రూ. 50 నుండి రూ. 100 వరకుఅదనంగావసూలు చేస్తున్నారనే ఫిర్యాదులు వినిపిస్తున్నాయి.మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు?బార్ అండ్ రెస్టారెంట్ల నిర్వహణపై నిరంతరం నిఘా ఉంచాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. నెలవారీ మామూళ్లకు





అలవాటుపడి కొన్నిబార్ల ఉల్లంఘనలను చూసీ చూడనట్లు వదిలేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆకస్మిక తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాల్సిన ఉన్నతాధికారులు కేవలం ఫిర్యాదులు వచ్చినప్పుడు మాత్రమే పేరుకే తనిఖీలు చేసి మమ అనిపిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ప్రజల డిమాండ్ :నగరంలో పెరుగుతున్న నేరాలు, రాత్రి వేళల్లోఅశాంతికి బార్ల అక్రమ నిర్వహణే కారణమవుతోందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఎక్సైజ్‌శాఖ ఉన్నతాధికారులు, పోలీస్‌కమిషనరేట్ అధికారులుతక్షణమే స్పందించి:కరీంనగర్ వ్యాప్తంగా ఉన్న బార్ అండ్ రెస్టారెంట్లలో ఆకస్మిక ఉమ్మడి తనిఖీలు చేపట్టాలి .సమయపాలన పాటించని, నిర్దేశిత నిబంధనలు ఉల్లంఘించే బార్ల లైసెన్సులను రద్దు చేయాలి.నిరక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎక్సైజ్ అధికారులు ఇకనైనా స్పందించి చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



నృసింహాలయంలో భక్తుల సందడి.

ధర్మపురి, ప్రభాతవార్త:



ఆశ్వీయుజ మాస శనివారం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు ధర్మపురి క్షేత్రానికి తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి క్షేత్రానికి చేరుకున్న భక్తులు ముందుగా పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు.తదుపరి స్థానిక ఇలవేల్పు శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారిని, అనుబంధ ఆలయాల్లోని స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం తమ మొక్కులు చెల్లించుకున్నారు.. ఉదయం నుంచి రాత్రి వరకు క్షేత్రంలో భక్తుల సందడి కనిపించింది.

దేశ సమైక్యత, ప్రజాస్వామ్య పరిరక్షణకు యువత ముందుకు రావాలి.

ఘనంగా డివైఎఫ్ఐ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.
డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరేష్ పటేల్.

కరీంనగర్,ప్రభాతవార్త

:ఆదివారం కరీంనగర్ రాంనగర్‌లో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ పటేల్ పాల్గొని సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ సమైక్యత, సమగ్రత, లౌకికత్వం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం డివైఎఫ్ఐ ఆవిర్భావం నుంచి నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందనిదేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు యువత ముందుకు రావాలని నరేష్ పటేల్ పిలుపునిచ్చారు. దేశంలో మత సామరస్యం, సామాజిక న్యాయం, సమానత్వం, సోదరభావం నెలకొల్పేందుకు యువత కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. మా దేహం ముక్కలైనా ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం" అనే నినాదంతో దేశ ఐక్యతను కాపాడేందుకు డివైఎఫ్ఐ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ప్రస్తుతం దేశంలో నిరుద్యోగం, పేదరికం, ధరల పెరుగుదల, విద్యారంగ సమస్యలు, వైద్య సదుపాయాల కొరత వంటి అనేక సమస్యలు యువతను తీవ్రంగా వేధిస్తున్నాయని. ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులు చదువులు పూర్తి చేసుకుని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నప్పటికీ, వారికి తగిన ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు.నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ



చేయాలని, ప్రైవేటు రంగంలో ఉద్యోగ భద్రత కల్పించాలని, యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించాలని నరేష్ పటేల్ డిమాండ్ చేశారు.విద్యను వ్యాపారంగా మార్చకుండా ప్రతి ఒక్కరికీ నాణ్యమైన, ఉచిత విద్య అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, వసతి సదుపాయాలు సమయానికి అందించాలని అన్నారు.భగత్‌సింగ్, చేగువేరా ఆశయాలను ఆదర్శంగా తీసుకొని యువతలో శాస్త్రీయ దృక్పథం, సామాజిక బాధ్యత, ప్రశ్నించే తత్వం పెంపొందించేందుకు డివైఎఫ్ఐ కృషి చేస్తోందని తెలిపారు.యువత శక్తిని ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించినప్పుడే సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతాయని అన్నారు. దేశ సమైక్యత, ప్రజాస్వామ్య పరిరక్షణ, యువత హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అలుగునూర్ వారసంతను పరిశీలించిన కార్పొరేటర్ కాల్వ మల్లేశం

సంతలో వ్యాపారులు, కొనుగోలుదారులకు కల్పిస్తున్న వసతులపై ఆరా



తిమ్మాపూర్, ప్రభాత వార్త

:కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూర్‌లో ఆదివారం నిర్వహించిన రెండవ వారసంతను స్థానిక కార్పొరేటర్ కాల్వ మల్లేశం పరిశీలించారు. వారసంతలో కూరగాయలు, ఇతర వస్తువుల విక్రయాలు జరుగుతున్న తీరును పరిశీలించి, వ్యాపారులు మరియు కొనుగోలుదారులకు కల్పిస్తున్న వసతుల గురించి ఆరా తీశారు.వారసంతకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలపై దృష్టి సారించారు. వ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పొరండ్ల సింగిల్ విండో మాజీ చైర్మన్ సింగిరెడ్డి స్వామిరెడ్డి, నాయకులు సిల్ల రాజమల్లు, లంక రవి, ఎర్రం అనంత్ రెడ్డి, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కోల్డ్ బెల్ట్ ఏరియా క్యారమ్ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ ను విజయవంతం చేయండి

రామగిరి ప్రభాతవార్త

సింగరేణి కోల్‌బెల్ట్ ప్రాంతంలోని క్యారమ్ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు తెలంగాణ కోల్‌బెల్ట్ ఏరియా క్యారమ్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయని నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 14, 15, 16 తేదీల్లో మూడు రోజుల పాటు రామగిరి మండలం సెంటినరీకాలనీలోని సింగరేణి సీఈఆర్ క్లబ్‌లో ఈ పోటీలు జరగనున్నాయి. సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో నాకౌట్ పద్ధతిలో టోర్నమెంట్ నిర్వహించనున్నారు. ఈనెల 14న ఉదయం 10.00 గంటలకు జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ క్యారమ్ ఛాంఒియన్, మూడుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన కె. శ్రీనివాస్ హాజరుకానున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని పీఎస్‌పీబీలో ఉద్యోగిగా పనిచేస్తున్న ఆయన చేతుల మీదుగా టోర్నమెంట్ ప్రారంభం కానున్నట్లు తెలిపారు.ఈ పోటీల్లో సింగిల్స్ విభాగంలో పాల్గొనే క్రీడాకారులకు ప్రవేశ రుసుము రూ.600 గా, డబుల్స్ జట్టుకు రూ.1,000గా నిర్వాహకులు నిర్ణయించారు. రెండు విభాగాల్లోనూ ప్రథమ బహుమతిగా రూ.15,000, ద్వితీయ బహుమతిగా రూ.8,000, తృతీయ బహుమతిగా రూ.5,000 నగదు అందజేనున్నారు. పోటీలను సిస్కా (శీ/శీదితితి) బుల్లెట్‌షాట్ పరికరాలతో నిర్వహించనుండగా, ఏఐసీఎఫ్ నిబంధనల మేరకు రిఫరీల



పర్యవేక్షణలో మ్యాచ్‌లు జరగనున్నాయి. టోర్నమెంట్‌లో పాల్గొనాలనుకునే క్రీడాకారులు ఈ నెల 12వ తేదీలోగా ఆన్‌లైన్ ద్వారా మాత్రమే తమ పేర్లను నమోదు చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. మరిన్ని వివరాల కోసం 9000084375 నంబర్‌కు వాట్సాప్ ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు. క్రీడా స్ఫూర్తిని కాపాడే ఉద్దేశంతో టోర్నమెంట్ ప్రాంగణంలో మద్యం సేవించడం, ధూమపానం చేయడం, గుట్కా వినియోగించడం పై నిషేధం విధించారు. కోల్‌బెల్ట్ ప్రాంతంలోని క్యారమ్ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధిక సంఖ్యలో పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

మిలీనియం అసోసియేషన్ వారి ఆర్థిక సాయం

చిగురుమామిడి, ప్రభాత వార్త



:చిగురుమామిడి మండలం రేకొండ గ్రామం లో గతంలో శారదా నికేతన్ ఉన్నత పాఠశాల నిర్వహించి అనేక మందికి విద్యనందించిన ఆ పాఠశాల కరస్పాండెంట్ పరాంకుశం రవీందర్ గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన విషయం తెలిసిందే. అయితే వారి మీద ఉన్న అభిమానం తో ఆదివారం మిలీనియం అసోసియేషన్ సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని సంతపాన్ని తెలిపి వారి కుటుంబానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ అల్లెపు సంపత్, మిలీనియం అసోసియేషన్ అధ్యక్షులు పరుపాటి మహిపాల్ రెడ్డి, జనరల్ సెక్రటరీ గందె చిరంజీవి, కోశాధికారి లంకసిరి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ చిప్ప తిరుపతి, సభ్యులు బండారి రవికుమార్, నూకల వెంకటేశ్వర్లు, లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం అర్చకులు పరాంకుశం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడే.. చాగంటి రాక.. మరో మారు పునితముకానున్న దేవభూమి జమ్మికుంట..

అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో.. గోమాత వైభవం..

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త: నాటి త్రేతాయుగం నుండి, నేటి కలియుగం వరకు ఈ భూమిపై ఆయా సమయాలలో ముక్కోటి దేవతమూర్తులు.. వారి సేవలో పరితపించే గురుమూర్తులు ప్రవచన చక్రవర్తులు అప్పుడప్పుడు అధ్యాత్మికత ఎక్కడైతే విరజిల్లుతుందో.. అక్కడే ఆ నేలపై వారి పాదాలు మోపుతారని అప్పుడే ఆ పుడమి తల్లి మరోమారు పునితమైపోతాయని వేదాలు వెల్లడిస్తున్నాయి. అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలోనే ముక్కోటి దేవాలయాలకు పుట్టినిల్లుగా బాసిల్లుతున్న కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణం గత 50 సంవత్సరాలుగా అద్యాత్మికత రంగంలో ఎక్కడ చూసిన కులమతాలకు అతీతంగా అంత భరతమాత బిడ్డలమేనన్న గొప్ప సంకల్పంతో అధ్యాత్మికతను దశదిశలా విస్తరింపజేస్తున్నారు. అందులో భాగంగానే జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర దేవాలయం (బొమ్మల గుడి) ఆలయ పాలకవర్గం, అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో కార్తికమాస వైభవంలో భాగంగా " గోమాత వైభవం " కార్యక్రమాన్ని జరపతలపెట్టారు. ఈ కార్యక్రమానికి అధ్యాత్మిక ప్రవచన చక్రవర్తి వాచస్మతి బ్రహ్మశ్రీ డాక్టర్ చాగంటి కోటేశ్వర్‌రావు నేడు సోమవారం జమ్మికుంట పట్టణానికి రానున్నారు. సాయంత్రం 5గంటలకు బొమ్మలగుడి ఆవరణలో అశేశంగా తరలివచ్చే వేలాది మంది భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసారు. నిజంగా జమ్మికుంట పట్టణం వేద భూమిగా నాటి నుండి నేటి వరకు నిత్యం దేవాలయాలలో ఉత్సవాలు, వార్షికోత్సవాలు, పవిత్రోత్సవాలు పండుగల సందర్భంగా చేపట్టే ప్రత్యేక కార్యక్రమాలతో సంవత్సరం పొడవున ఈ ప్రాంత ప్రజలతో పాటు సుమారు 200 గ్రామాల ప్రజలు నిత్యం ఎదో ఒక అధ్యాత్మికత చింతనతో, నిశ్చలమైన మనస్సుతో ఇక్కడ జీవనాన్ని గడుపుతుంటారు. జమ్మికుంట గడ్డపై 1942లో భారత జాతిపిత మహాత్మగాంధీ ఉప్పు సత్యగ్రహానికి వెలుతూ జమ్మికుంట రైల్వేస్టేషన్‌లో 10 నిమిషాల పాటు స్టేషన్‌లో దిగి, స్వాగతం పలకడానికి వెళ్లిన జమ్మికుంట ప్రజలకు శాంతి.. సహనం. బోధించి పంపారు. ఆ తదుపరి నాటి ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా 1962లో కొండూరి కాంప్లెక్స్ 20 ఎకరాల సువిశాల మైదానంలో 10108 హోమ గుండాలు ఏర్పాటు చేసి మహా చండీహోమాన్ని పీఠాధిపతుల చేతుల మీదుగా నిర్వహించగా, ఆనాటి ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య ముఖ్య అతిథిగా హాజరైన విషయం ఈ ప్రాంతంలో ఇప్పటికి ఎంతో విశేషంగా చెప్పుకుంటారు. ఆ తదుపరి పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర ఆలయం, శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం, శ్రీ లక్ష్మి గణపతి శిరిడి సాయి బాబా ఆలయం, శ్రీ సీతరామచంద్రస్వామి ఆలయం, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీ సంతోషిమాత ఆలయం, గీతామందిర్, సత్యసాయి మందిర్, శ్రీ లలిత త్రిపుర సుందరిదేవి ఆలయం, శ్రీ మహాలింగేశ్వర ఆలయం, శ్రీ వాసవి కన్యాక పరమేశ్వరి ఆలయం, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం ఎన్నో ఆలయాలకు దేశం



నలుమూలాల ఉన్న మహోన్నతమైన పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ సచ్చిందానంద స్వామి, శ్రీశ్రీశ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధిశ్వరులు, శ్రీశ్రీ అభినవోద్దండ విద్యాశంకర భారతి, కేరళ పందల వంశరాజు శ్రీశ్రీ రాజరాజ వర్మ, శ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి, శ్రీశ్రీ బాల సరస్వతి శ్రీశ్రీ రమణమహర్షి, శ్రీశ్రీ పరిపూర్ణనంద స్వామి, శ్రీశ్రీ బాషంపెల్లి సంతోష్‌కుమార్ శాస్త్రి, శ్రీశ్రీ భారతి తీర్థ స్వామి, శ్రీశ్రీ బ్రహ్మశ్రీ డాక్టర్ ఎస్ చంద్రమౌళి గురుస్వామితో పాటు ఎందరో.. మరెందరో అద్యాత్మికత గురువులు వారి పాదాలు మోపడంతో మరోమారు జమ్మికుంట దేవభూమిగా పునితం అయింది. ఇప్పుడు ఉభయ తెలుగు రాష్ట్రాలలో జగవెఎరిగిన బ్రాహ్మణుడు.. ఈ ప్రవచన బీష్మకర్త ముక్కోటి దేవతల వైభవాన్ని భూ ప్రపంచంపై ఉన్న భక్తకోటికి పెరుగన్నంలాగా ముద్ద కలిపి నిత్యం ఈ భరత గడ్డపై ఎక్కడో ఒక చోట భక్తులకు గోరుముద్దలు తినిపిస్తున్న చాగంటి కోటేశ్వర్ రావు జమ్మికుంట పట్టణానికి వస్తుండడంతో కరీంనగర్ జిల్లాలో ఒక గొప్ప దీపావళి పండుగ మరో వారం రోజులు ఉండగానే చాగంటి రాకతో జమ్మికుంట పట్టణంలో క్రాకర్స్, బూచక్రాలు, చిచ్చు బుడ్లు మెరుపులు విరజిమ్ముతున్నాయి. చాగంటి రాక మహిళ భక్తులు మరో వరంగా భావిస్తున్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జమ్మికుంట సిఐ ఎస్‌రామకృష్ణగౌడ్, జిల్లా కాటన్ మిల్లర్స్ ఆసోసియేషన్ అధ్యక్షులు ప్రముఖ వ్యాపారి బచ్చు భాస్కర్‌ల ఆధ్వర్యంలో.. అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో సత్యసాయి భక్తుల ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నారు. అశేశంగా తరలివచ్చే భక్తులకు అనుగుణంగా మహిళ లకు.. పురుషులకు వేరు వేరుగా కూర్చుండే సదుపాయాల కల్పించారు. మంచినీరు.. మూత్రశాలలు విరివిరిగా ఏర్పాట్లు చేసారు. జమ్మికుంట పట్టణంలో చాగంటి రాక కోసం గాంధీచౌక్, అంబేద్కర్ చౌక్, తెలంగాణ చౌక్, ఆర్టిసీ బస్టాండ్, రైల్వే స్టేషన్ ప్రధాన కూడళ్లలో చాగంటి ఫోటోలతో స్వాగత తోరణాలు అడుగడుగున దర్శనమిస్తున్నాయి.



కరీంనగర్‌లో పోలీసుల విస్తృత నాకాబందీ తనిఖీలు

రౌడీషీటర్లు, గంజాయి అనుమానితుల ఇళ్లలో సీపీ గౌష్ ఆలం సోదాలు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే ధ్యేయంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శనివారం రాత్రి పోలీసులు విస్తృతంగా నాకాబందీ, వాహన తనిఖీలు



నిర్వహించారు. నగరంలోని ప్రధాన కూడళ్లు, సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి వాహన పత్రాలు, నంబర్ ప్లేట్లను క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు డ్రంకన్ డ్రైవ్ పరీక్షలు చేపట్టారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేశారు. ఈ నాకాబందీ తనిఖీల్లో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం స్వయంగా పాల్గొని క్షేత్రస్థాయిలో పర్యటించారు. రౌడీషీటర్లు, పాత నేరస్థులు, గంజాయి అక్రమ విక్రయాలు వినియోగానికి పాల్పడుతున్నట్లు అనుమానం ఉన్న వ్యక్తుల ఇళ్లను సీపీ స్వయంగా తనిఖీ చేసి, వారి ప్రస్తుత జీవనశైలి, కదలికలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ... జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ముఖ్యంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై అవసరమైతే పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించినా వెంటనే డయల్ 112 కి గానీ, స్థానిక పోలీసులకు గానీ సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ఈ విస్తృత తనిఖీ కార్యక్రమాల్లో కమిషనరేట్ పరిధిలోని ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు, పెద్ద సంఖ్యలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బహిరంగ మద్యం సేవనం, అనుమతి లేని డీజేలపై నిషేధం కొనసాగింపు

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.. డిసెంబర్ 1 వరకు సిటీ పోలీస్ యాక్ట్ నిబంధనలు అమలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతలు, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అధిక శబ్దంతో డీజేలు వినియోగించడం, అనుమతి లేకుండా డ్రోన్లు ఉపయోగించడం, ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించడంపై నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. నవంబర్ 1 నుంచి డిసెంబర్ 1 వరకు మంచిర్యాల, పెద్దపల్లి జోన్ల పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై నిషేధం అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. మద్యం మత్తులో వీధులు, రహదారులపై అసభ్యంగా ప్రవర్తిస్తూ ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు ఇబ్బందులు కలిగిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, అటువంటి ఘటనలను అరికట్టేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు, విద్యార్థులకు శబ్ద కాలుష్యం వల్ల ఇబ్బందులు కలగకుండా అధిక శబ్దంతో డీజేలు



వినియోగించడాన్ని నిషేధించినట్లు తెలిపారు. వేడుకలు, బహిరంగ కార్యక్రమాల్లో మైక్ సెట్ అవసరమైతే సంబంధిత డివిజన్ ఏసీపీ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని, నిర్దేశిత శబ్ద పరిమితులను పాటించాలని సూచించారు. డ్రోన్ల వినియోగానికి కూడా సంబంధిత పోలీస్ అధికారుల అనుమతి తప్పనిసరని, అనుమతి లేకుండా ఉపయోగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 223, హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ యాక్ట్-2016లోని సెక్షన్ 7(1), 22(1)(ఎ) నుంచి (ఎఫ్), 22(2)(ఎ), (బి), 22(3), సిటీ పోలీస్ యాక్ట్, 1348 ఫసలీ సెక్షన్ 30, పోలీస్ యాక్ట్-1861 నిబంధనల ప్రకారం నవంబర్ 1 ఉదయం 6 గంటల నుంచి డిసెంబర్ 1 ఉదయం 6 గంటల వరకు నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి నిబంధనలు పాటించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

లచక్కపేటలో బీఆర్ఎస్‌కు బలం..

బిఆరెస్ పార్టీలో చేరిన గ్రామ సర్పంచ్ రమ భాస్కర్

కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్న సర్పంచ్

సారంగాపూర్ ప్రభాత వార్త: సారంగాపూర్ మండలం లచక్కపేట గ్రామ సర్పంచ్ చెట్లపెల్లి రమ భాస్కర్ బీజేపీ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో ఆమె గులాబీ గూటికి చేరుకున్నారు.ఈ సందర్భంగా కేటీఆర్ ఆమెకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జిల్లా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్, నాయకులు మండల బిఆరెస్ పార్టీ అధ్యక్షులు తేలు రాజు, నాయకులు బుర్ర ప్రవీణ్ గౌడ్, చెట్లపెల్లి సుధాకర్, అత్తినేని నరేష్ తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలంలోని రేకొండ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 198081 ఎస్ఎస్సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకచోట చేరిన పూర్వ విద్యార్థులు పాఠశాల నాటి బాల్య మధుర జ్ఞాపకాలను, స్మృతులు నెమరువేసుకున్నారు. ఆనాటి స్నేహాలు, అనుభవాలను గుర్తుచేసుకుంటూ ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలపై తమకున్న అనుబంధాన్ని చాటుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సమ్మేళనం పూర్వ విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. నాడు విద్యా బుద్దులు నేర్పిన ఉపాధ్యాయులు వేంకటాద్రి, ఆనంతరాం రెడ్డి గ్రామ ఉపసర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.



సీనియర్ జర్నలిస్ట్ పెండ్యాల రామ్ కుమార్ కన్నుమూత

మంథని ప్రభాతవార్త:

మంథని ప్రెస్ క్లబ్ సీనియర్ సభ్యుడు, సీనియర్ జర్నలిస్ట్ పెండ్యాల రామ్ కుమార్ (47) అనారోగ్యంతో హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తుది శ్వాస విడిచారు. ఆయన మరణంతో మంథని జర్నలిస్ట్ వర్గంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రామ్ కుమార్ విద్యార్థి దశ నుంచే అనేక సామాజిక ఉద్యమాల్లో కీలకంగా పనిచేశారు. అనంతరం సుదీర్ఘ కాలం పాటు మంథని కేంద్రంగా జర్నలిస్టుగా వివిధ దినపత్రికల్లో పనిచేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం చొరవ చూపారు. పేద ప్రజల గొంతుకగా, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ప్రజా సమస్యలను తెలియజేయడంలో ఆయన ముందుండేవారు. సామాజిక స్పృహ, నిజాయితీ, నిర్భయ జర్నలిజం ఆయన ప్రత్యేకత. మంథనిలో జరిగిన అనేక ఉద్యమాల్లో, ప్రజా సమస్యల



పోరాటాల్లో ఆయన క్రియాశీల పాత్ర పోషించారు. ఆయన మృతి పట్ల మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్ ఉపాధ్యక్షులు బర్ల సంపత్ ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య సహాయ కార్యదర్శి గంధం అంజి బాబు కోశాధికారి తగరం రాజు, సీనియర్ జర్నలిస్టులు కొమురోజు మారుతి కొమురోజు చంద్రమోహన్, ఆంకరి ప్రకాష్, కంది కృష్ణారెడ్డి, ఆర్ల బాపు, లలక్కాకుల నాగరాజు, బాసాని సాగర్, ఓజ్జల శ్రీనివాస్ లింగాల సురేష్ దొరగోర్ల రవీందర్ కేసారపు రవి సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో మానకొండూరులో సేవలు

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, క్రీడా సామాగ్రి పంపిణీ.

.మానకొండూర్, ప్రభాతవార్త :

లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్, 320 జి పరిధి జిల్లా గవర్నర్ లయన్ మోర బద్రేశం పర్యటనలో భాగంగా మానకొండూర్‌లో పలు సేవా కార్యక్రమాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యను ప్రోత్సహించే ఉద్దేశంతో విద్య, క్రీడలు, సామాజిక చైతన్యం పట్ల తమ క్లబ్‌కు ఉన్న నిబద్ధతను చాటుకుంటూ ఈ సేవా కార్యక్రమాలు చేపట్టారు. .ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులలో చదువుపై ఆసక్తిని పెంచే ఉద్దేశంతో ఏకంగా 1,001 పుస్తకాలను పంపిణీ చేయడంతో పాటు, విద్యార్థుల శారీరక ఉల్లాసం కోసం క్రీడా సామాగ్రిని అందజేశారు. మానకొండూర్‌లోని మూడు అంబేద్కర్ కమ్యూనిటీ కేంద్రాలకు ప్రజల్లో దైనందిన విషయాలపై అవగాహన పెంపొందించేందుకు రోజూవారీ దినపత్రికలను బహూకరించారు. ఇదే వేదికపై లయన్స్ క్లబ్ ద్వారా విద్యా సహాయం పొందుతున్న ఒక బాలికకు చదువుల నిమిత్తం ఆర్థిక సహాయ



చెక్కును అందజేసి అండగా నిలిచారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రజలకు సహాయపడటమే లయన్స్ క్లబ్ ప్రధాన ఆశయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జి.వి.రామకృష్ణారావు, లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ జిల్లా 320జి అధ్యక్షుడు లయన్ మైదారం శివకాంత్, లయన్ బత్తో వినోద్, లయన్ కృష్ణ చైతన్య, ఆర్.సి.ఆర్.ఎస్.పి. రెడ్డి, జెడ్.సి.ముక్కా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా వార్డు బిసభ్యుల సభను జయప్రదం చేయండి

వార్డు సభ్యుల సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షురాలు గంగాధర గంగ జమున వెంకటరమణ

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లో వార్డు సభ్యుల సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షురాలు గంగాధర గంగ జమున వెంకటరమణ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా కేంద్రంలో నవంబర్ 4న జరిగే వార్డు సభ్యుల ఉమ్మడి జిల్లా సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాల గురించి చర్చించి వార్డు సభ్యుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయడానికి కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన



వెంట పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యం తగదు

మాజీ ఎంపీపీ, లక్కారం సర్పంచ్ అత్తే చంద్రమోళి

గ్రామానికో ధరతో రైతులను మోసం చేస్తున్న దళారులు

ముత్తారం, ప్రభాతవార్త:

రైతులకు న్యాయం జరగాలంటే ప్రభుత్వం ఆలస్యం చేయకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీపీ, లక్కారం సర్పంచ్ అత్తే చంద్రమోళి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఖరీఫ్ పంట కాలంలో విద్యుత్ కోతల ప్రభావంతో రైతులు పండించిన వరి పంటకు తక్కువ దిగుబడి వచ్చిందని, దీనికి తోడు దళారులు తమకు అనుకూలంగా



ధరలు నిర్ణయించి రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ నష్టాలకు గురిచేస్తున్నారని అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఒకే రకమైన ధాన్యానికి వేర్వేరు ధరలు చెల్లిస్తూ రైతులను అయోమయానికి గురిచేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు తెరిచి, ప్రకటించిన మద్దతు ధరను అమలు చేయడంతో పాటు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కొనుగోలు వ్యవస్థ అందుబాటులోకి వస్తే దళారుల ఇష్టారాజ్యానికి అడ్డుకట్ట పడటంతో పాటు రైతులకు పంటకు తగిన ధర దక్కుతుందన్నారు.

ఢిల్లీలో ధర్నాలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఓట్ బచావో - దేశ్ బచావో కార్యక్రమంలో పాల్గొనేందుకు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో జగిత్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో కలిసి ఢిల్లీకి చేరుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య దేశ ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు పవిత్రతను కాపాడటం, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకతను సాధించడం లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు అని అన్నారు.ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగ హక్కు అని, ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పే అంతిమమని చాటిచెప్పేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఓటు చోరీ,



ఓటర్ల జాబితాలో అక్రమాలు, ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న అవకతవకలకు వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ డిల్లీ లో చేస్తున్న పోరాటానికి మద్దతుగా జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య గారు జగిత్యాల నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షుడిగా తిరుపతి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ఇల్లంతకుంట మండల విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షుడి ఎన్నికలు ఆదివారం ఉత్కంఠ భరితంగా సాగాయి.మండల కేంద్రములో నిర్వహించిన ఎన్నికల్లో దేశరాజు తిరుపతి అధ్యక్షుడిగా విజయం సాధించారు.మొత్తం 373 ఓట్లు పోలవగా,దేశరాజు తిరుపతికి 218 ఓట్లు,ప్రత్యర్థి తిప్పారపు సంతోష్‌కు151ఓట్లు వచ్చాయి.దీంతో తిరుపతి 67 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.మరో రెండు ఓట్లు చెల్లనివిగా ఎన్నికల అధికారులు ప్రకటించారు.ఎన్నికల అధికారులుగా పదవీ విరమణ ఉపాధ్యాయులు తుంకుంట మోహన్ రెడ్డి,కోయ్యడ రాజయ్య వ్యవహరించారు.ఎన్నికల కోఆర్డినేటర్లుగా ఎర్రోజు సత్యం,తిప్పారపు స్వామి బాధ్యతలు నిర్వహించారు.ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం విజయం సాధించిన దేశరాజు తిరుపతికి సంఘం సభ్యులు,అభిమానులు అభినందనలు తెలిపారు.

ఉరి వేసుకుని రైతు మృతి

ముస్తాబాద్ ప్రభాత వార్త:

ఉరివేసుకుని రైతుమృతి చెందిన సంఘటన ముస్తాబాద్ మండలం మొహిన్ కుంట గ్రామములో చోటు చేసుకుంది.ఎస్సై జ్యోతి తెలిపిన వివరాల ప్రకారం మోహిన్ కుంట గ్రామానికి చెందిన పయ్యావుల రాజమాల్లు (48) అను నతడు మద్యానికి బానిసై,అప్పులు చేసి వాటిని ఎలా తీర్చలేక బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఇంట్లోఎవరూ లేని సమయంలో ఆదివారం ఇంటిలో ఉన్న దూలానికి ఉరి వేసుకుని మృతి చెందినట్టు మృతుని భార్య పయ్యావుల పద్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వివరాలు వెల్లడించారు.

సిరిసిల్లలో ఘనంగా 'దీన్ దయాళ్ స్పర్శ్ యోజన' పరీక్ష



విద్యార్థుల్లో పెరిగిన తపాలా బిళ్లల సేకరణ ఆసక్తి

ఎంపికైన వారికి ఏడాదికి రూ.6 వేల ఉపకార వేతనం

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త

:భారత తపాలా శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన 'దీన్ దయాళ్ స్పర్శ్ యోజన' స్కాలర్‌షిప్ పరీక్ష ఆదివారం సిరిసిల్ల పట్టణంలో విజయవంతంగా ముగిసింది. పాఠశాల స్థాయి విద్యార్థుల్లో తపాలా బిళ్లల సేకరణ (ఫిలాటలీ)పై అవగాహన, ఆసక్తిని పెంపొందించేందుకు ఏటా ఈ పోటీ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తపాలా శాఖ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ గజ్జెల వేణు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'హాబీల రారాజు'గా పేరొందిన ఫిలాటలీ వైపు విద్యార్థులను ప్రోత్సహించేందుకు 6, 7, 8, 9 తరగతుల వారికి ఈ పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 23 తపాలా సర్కిళ్ల పరిధిలో నిర్వహించిన ఈ పోటీల్లో ప్రతి సర్కిల్ నుంచి 40 మంది చొప్పున మొత్తం 920 మంది ప్రతిభావంతులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థికి ఏటా రూ.6,000 చొప్పున ఉపకార వేతనం అందజేస్తామని వివరించారు.సిరిసిల్ల పట్టణంలో నిర్వహించిన ఈ పరీక్షకు జిల్లా నలుమూలల నుంచి విద్యార్థులు భారీగా తరలివచ్చి మంచి స్పందన కనబరిచారని తెలిపారు. పరీక్ష సజావుగా సాగేందుకు సహకారం అందించిన స్థానిక శ్రీచైతన్య హైస్కూల్ యాజమాన్యానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.